వాయిస్ అఫ్ ప్రజలు

# వాయిస్ టుడే

TGTEL/25/A2649

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

శనివారం, డిసెంబరు, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## తెలంగాణలో సహకార సంఘాల పాలకవర్గాలు రద్దు..

టెస్కాబ్, డీసీసీబీలకు ఇన్‌చార్జిలుగా ప్రభుత్వ అధికారులు

పాత కమిటీల కొనసాగింపు ఉత్తర్వులను రద్దు చేసిన సర్కార్

కొత్త జిల్లాలు, మండలాల వారీగా పునర్వ్యవస్థీకరణకు కసరత్తు

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపు

## ప్రభాకర్‌రావును 26న విడుదల చేయాలన్న సుప్రీంకోర్టు

జైలుకు పంపాల్సిన అవసరం లేదన్న ధర్మాసనం

తదుపరి విచారణ వరకు అరెస్టు చేయవద్దని స్పష్టీకరణ

డిసెంబర్ 25 వరకు పోలీసు కస్టడీకి అనుమతి

ఇంటి భోజనం, మందులకు వెసులుబాటు

జనవరి 16న తదుపరి విచారణ



న్యూఢిల్లీ: ఫోన్ ట్యాపింగ్ కేసులో తెలంగాణ ఎస్‌ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావుకు సుప్రీంకోర్టు ఊరటనిచ్చింది. ఆయన పోలీసు కస్టడీని మరో వారం పొడిగిస్తూ, డిసెంబర్ 25 వరకు విచారణకు అనుమతి ఇచ్చిన కోర్టుడ డిసెంబర్ 26న ఆయనను విడుదల చేసి ఇంటికి పంపాలని ఆదేశించింది. ప్రభాకర్‌రావును జైలుకు పంపాల్సిన అవసరం లేదని స్పష్టం చేసిన ధర్మాసనం, తదుపరి విచారణ జరిగే 2026 జనవరి 16 వరకు ఆయనను అరెస్టు చేయవద్దని తేల్చి చెప్పింది."మా ఉత్తర్వుల మేరకే ఆయన సరెండర్ అయ్యారు. విచారణ పూర్తయ్యాక మళ్లీ రిమాండ్‌కు పంపాల్సిన అవసరం ఏముంది?" అని ప్రభుత్వాన్ని కోర్టు ప్రశ్నించింది. కస్టడీలో ఉన్న సమయంలో ఇంటి భోజనం, మందులు అనుమతించాలని ఆదేశించింది. అలాగే ప్రభాకర్‌రావు దర్యాప్తుకు పూర్తి సహకారం అందించాలని, విచారణకు పిలిచినప్పుడు హాజరుకావాలని స్పష్టం చేసింది. ఈ కేసును జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఆర్. మహదేవన్‌ల ధర్మాసనం శుక్రవారం విచారించింది. ఈ సందర్భంగా ప్రభుత్వం కస్టడీ విచారణకు సంబంధించిన నివేదికను కోర్టుకు సమర్పించింది. అనంతరం ఇరుపక్షాల వాదనలు కొనసాగాయి. ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపిస్తూడ ప్రభాకర్‌రావు విచారణకు పూర్తిగా సహకరించడం లేదని తెలిపారు. డివైస్‌లలో ఎలాంటి సమాచారం లేదని, ముందుగానే ఆధారాలను ధ్వంసం చేశారన్న ఆరోపణలు చేశారు. దర్యాప్తు కీలక దశలో ఉందని, నిందితుడి నుంచి ఇంకా సమాచారం రాబట్టాల్సి ఉందని పేర్కొంటూ మరో వారం కస్టడీ అవసరమని కోర్టును కోరారు. కస్టడీ అనంతరం జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించాలని కూడా అభ్యర్థించారు. నక్సలైట్ల పేరుతో అనేక మంది ప్రముఖులు, న్యాయమూర్తులు, డ్రైవర్ల ఫోన్లను సైతం ట్యాప్ చేశారని, ఇది రాజకీయ అంశం కాదనిడ వ్యక్తిగత గోప్యతకు సంబంధించిన తీవ్రమైన విషయం అని

(మిగతా 2వ పేజీలో)



## నిజాయితీ, నైతికతే ప్రభుత్వ సేవలకు పునాది

ఉద్యోగాల ఎంపికలో పారదర్శకతకు పెద్దపీట వేయాలి: రాష్ట్రపతి ముర్ము

అవకాశాల్లోనే కాదు.. ఫలితాల్లోనూ సమానత్వం అవసరం

పబ్లిక్ సర్వీస్ కమిషన్లు మార్పులకు దారితీయాలి

హైదరాబాద్, డిసెంబరు 19 : యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ), రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్లు నిర్వహించే నియామక పరీక్షల్లో సంపూర్ణ పారదర్శకత పాటించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచించారు. నిజాయితీ, నైతిక విలువలున్నవారే ప్రభుత్వ సేవలకు ఎంపికయ్యేలా కమిషన్లు కట్టుదిట్టంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. సమానత్వం అవకాశాలకే పరిమితం కాకుండా ఫలితాల్లోనూ ప్రతిబింబించాలని ఆమె స్పష్టం చేశారు.రామోజీ ఫిల్మ్‌సిటీలో శుక్రవారం ప్రారంభమైన పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్‌పర్సన్ల రెండు రోజుల జాతీయ సదస్సులో రాష్ట్రపతి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కేంద్రం, రాష్ట్రాల్లో పబ్లిక్ సర్వీస్ కమిషన్లకు రాజ్యాంగ నిర్మాతలు విశేష ప్రాధాన్యం ఇచ్చారని గుర్తుచేశారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయంతో పాటు హోదా, అవకాశాల్లో

(మిగతా 2వ పేజీలో)



## అసెంబ్లీ శీతాకాల సమావేశాలకు కసరత్తు

27 లేదా 28 నుంచి 3 రోజులపాటు సభలు జరిగే సూచనలు

ఆర్డినెన్స్‌లకు బిల్లుల రూపం

బీసీ రిజర్వేషన్లపై అన్ని పార్టీలతో చర్చ

జెడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల దిశానిర్దేశం కీలకం

హైదరాబాద్: ఈనెల 27 లేదా 28వ తేదీ నుంచి తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభించే అవకాశముందని సమాచారం. సమావేశాలను మూడు రోజులపాటు నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయించినట్లు తెలిసింది. ఈ అంశంపై తుది నిర్ణయం తీసుకునేందుకు ఈనెల 22న సీఎం అధ్యక్షతన సచివాలయంలో అనధికార మంత్రివర్గ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో అసెంబ్లీ సమావేశాల తేదీలు, వ్యవధిపై స్పష్టత ఇవ్వనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.అదేవిధంగా జిల్లా పరిషత్, మున్సిపల్ ఎన్నికలకు ఎప్పుడు వెళ్లాలన్న అంశం, బీసీ రిజర్వేషన్ల అమలుపై మరోసారి సమగ్ర చర్చ జరగనుంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఎలా అమలు చేయాలన్నదానిపై అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలను తీసుకోవాలని ప్రభుత్వం

(మిగతా 2వ పేజీలో)



## అంతర్జాతీయ చిత్రాల కేంద్రంగా హైదరాబాద్

హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్‌ఫిల్మ్ ఫెస్టివల్‌కు ఘన ఆరంభం





## 'కేసీఆర్ ఎలా ఉన్నారు?'..

బీఆర్ఎస్ ఎంపీలను అడిగి తెలుసుకున్న ప్రధాని



## ప్రతి ఇల్లూ ఒక గ్రంథాలయంగా మారాలి

పుస్తక పఠనంతోనే సమాజంలో మార్పు సాధ్యం: మంత్రి జూపల్లి కృష్ణారావు

# మార్చి తర్వాత కూడా 'ఆపరేషన్స్' ఆగవు

డెడ్‌లైన్ తర్వాత పుంజుకోవచ్చనుకుంటే పొరపాటే..

మావోయిస్టులపై దాడుల విషయంలో స్పష్టతనిచ్చిన డీజీపీ శివధర్‌రెడ్డి


డీజీపీ ఎదుట లొంగిపోయిన 41 మంది మావోయిస్టులు

తెలంగాణకు చెందిన 54 మంది మావోయిస్టుల్లో పనిచేస్తున్నట్టు వెల్లడి



హైదరాబాద్: వచ్చే ఏడాది మార్చి 31 తర్వాత భద్రతా బలగాల ఆపరేషన్లు తగ్గుముఖం పడతాయని మావోయిస్టు పార్టీ నాయకత్వం కేడర్‌ను తప్పుదారి పట్టిస్తోందని డీజీపీ బి.శివధర్‌రెడ్డి చెప్పారు. అయితే మార్చి తర్వాత కూడా మావోయిస్టులపై భద్రత బలగాల ఆపరేషన్లు కొనసాగుతాయని స్పష్టం చేశారు. మావోయిస్టు పార్టీలో అజ్ఞాతంగా పనిచేస్తున్న మిగిలిన వారు సైతం ఎదుట లొంగిపోవాలని ప్రభుత్వం, పోలీసుల తరపున విజ్ఞప్తి చేస్తున్నట్టు తెలిపారు. మావోయిస్టు పార్టీ కొమురంభీం ఆసిఫాబాద్‌మంచిర్యాల డివిజనల్ కమిటీ కార్యదర్శి ఎర్రగొల్ల రవి అలియాస్ సంతోష్, పార్టీ సభ్యుడు చెందిన కనికారపు ప్రభంజన్ (మంచిర్యాల జిల్లా) సహా

(మిగతా 2వ పేజీలో)



# నిజాంపేటలో హైడ్రా ఆపరేషన్

రూ.1,300 కోట్ల విలువైన 13 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం

నిజాంపేటలో 13 ఎకరాల ప్రభుత్వ భూమికి రక్షణ

రూ. 1,300 కోట్ల విలువైన స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు

తాత్కాలిక కట్టడాలను కూల్చివేసిన హైడ్రా అధికారులు

రెవెన్యూ అధికారుల విజ్ఞప్తి మేరకు కబ్జాలకు అడ్డుకట్ట

# మార్చి తర్వాత కూడా 'ఆపరేషన్స్' ఆగవు

మొత్తం 41 మంది మావోయిస్టులు శుక్రవారం డీజీపీ ఎదుట ఆయుధాలతో లొంగిపోయారు. ఈ సందర్భంగా డీజీపీ మీడియాతో మాట్లాడుతూ... లొంగిపోయిన మావోయిస్టులపై ఉన్న రివార్డు మొత్తం రూ.1,46,30,000 వారి పేర్లపై బ్యాంకు ఖాతాలు తెరిచిన తర్వాత డీడీ రూపంలో అందిస్తామన్నారు. ప్రస్తుతం తక్షణ సాయం కింద రూ.25వేలు ఇస్తామని, పునరావాసం కింద ప్రభుత్వం నుంచి సాయం అందిస్తామని వెల్లడించారు. మీడియా సమావేశంలో ఇంటెలిజెన్స్ అడిషనల్ డీజీ విజయ్‌కుమార్, శాంతిభద్రతల అడిషనల్ డీజీ మహేశ్‌భగవత్, ఎస్ఐబీ చీఫ్, ఐజీ సుమతి, ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్ పాల్గొన్నారు.నాయకత్వంపై నమ్మకం లేకనే..భద్రతా బలగాల నుంచి రక్షణ పొందేందుకు మావోయిస్టు నాయకత్వం కేడర్‌ను వారి ఇష్టాలతో సంబంధం లేకుండా కొత్త ప్రాంతాలకు పంపడంతో వారు నిత్యావసర వస్తువులు కూడా అందుబాటులో లేక ఇబ్బందిపడుతున్నారని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా ఆచరించే విధానాలకు, వాస్తవ పరిస్థితులకు మధ్య పెరుగుతున్న అంతరం కారణంగా నాయకత్వంపై నమ్మకం పోతోందని, సిద్ధాంతపరమైన భేదాభిప్రాయాలు కూడా లొంగుబాట్లకు కారణమని చెప్పారు. భద్రత బలగాల నుంచి నిరంతర ఒత్తిడి, క్షీణిస్తున్న ఆరోగ్య పరిస్థితి కూడా కారణాలుగా చెప్పారు. మావోయిస్టు పార్టీలో తెలంగాణ ప్రాంతానికి చెందిన 54 మంది ఇంకా వివిధ రాష్ట్రాల్లో వివిధ హోదాల్లో పనిచేస్తున్నట్టు తెలిపారు. మావోయిస్టు కేంద్ర కమిటీలో ప్రస్తుతం ఏడుగురు సభ్యులు ఉండగా వీరిలో ఐదుగురు తెలంగాణ ప్రాంతానికి చెందినవారన్నారు. స్టేట్ కమిటీలో 8 మంది, డివిజనల్ కమిటీ సభ్యులు 13 మంది, ఏరియా కమిటీ సభ్యులు 16 మంది, 12 మంది సభ్యులు ఉన్నట్టు తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర కమిటీలో మొత్తం 36 మందిలో ఆరుగురు తెలంగాణ వారుండగా, 30 మంది ఇతర రాష్ట్రాల సభ్యులు ఉన్నట్టు తెలిపారు. వారంతా చిన్నచిన్న గ్రూపులుగా విడిపోయి తిరుగుతున్నట్టు తెలిపారు. అప్పగించిన ఆయుధాలివీ..ఒక ఇన్‌సాన్ ఎల్ఎంజీ, మూడు ఏకే47 రైఫిళ్లు, 5 ఎస్ఎల్ఆర్ రైఫిళ్లు, 7 ఇన్సాస్ రైఫిళ్లు, ఒక బీజీఎల్ గన్, నాలుగు 303 రైఫిళ్లు, ఒక సింగిల్‌షాట్ రైఫిల్, రెండు ఎయిర్ గన్స్‌తోపాటు 42 మ్యాగజైన్లు, 733 బుల్లెట్లు, 8 షెల్స్ పోలీసులకు



అప్పగించారు. సాజిద్ ఆరుసార్లు హైదరాబాద్‌కు..ఇటీవల ఆస్ట్రేలియాలోని సిడ్నీలో కాల్పులు జరిపిన ఉగ్రవాది సాజిద్ అక్రమ్ 1998లో ఉద్యోగం కోసం హైదరాబాద్ నుంచి ఆస్ట్రేలియాకు వెళ్లాడని, అక్కడే యూరోపియన్ యువతిని వివాహం చేసుకున్నట్టు డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. దేశాన్ని విడిచి వెళ్లిన 27 ఏళ్లలో అతడు ఆరుసార్లు భారత్‌కు వచ్చి వెళ్లినట్టు ఆధారాలున్నాయని తెలిపారు. 2000 అక్టోబర్‌లో భార్యతో కలిసి తొలిసారి వచ్చాడని, రెండోసారి 2004లో, మూడోసారి ఫిబ్రవరి 2009లో అతడి తండ్రి మృతిచెందిన నెల రోజులకు, నాల్గోసారి జూలై 2012లో ఆస్తుల తగాదాల పరిష్కారం కోసం, ఐదోసారి మార్చి 2016లో కుటుంబ సభ్యులతో ఆస్తుల సెటిల్‌మెంట్ కోసం, చివరగా 2022 జూలైలో తన తల్లిని, సోదరిని చూసేందుకు హైదరాబాద్‌కు వచ్చినట్టు తెలిపారు. అతడు హైదరాబాద్‌లో ఉన్నప్పుడు ఎలాంటి ఉగ్రచర్యలకు పాల్పడలేదని చెప్పారు.

# నిజాంపేటలో హైడ్రా ఆపరేషన్


**రూ.1,300 కోట్ల విలువైన 13 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం**

**నిజాంపేటలో 13 ఎకరాల ప్రభుత్వ భూమికి రక్షణ**

**రూ. 1,300 కోట్ల విలువైన స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు**

**తాత్కాలిక కట్టడాలను కూల్చివేసిన హైడ్రా అధికారులు**

**రెవెన్యూ అధికారుల విజ్ఞప్తి మేరకు కబ్జాలకు అడ్డుకట్ట**



మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, బాచుపల్లి మండలం పరిధిలోని నిజాంపేటలో సుమారు రూ.1,300 కోట్ల విలువైన 13 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా (న్ణ=ూా) అధికారులు శుక్రవారం కాపాడారు. కబ్జాదారుల బారి నుంచి భూమిని రక్షించి, చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు.వివరాల్లోకి వెళితే... నిజాంపేట గ్రామంలోని సర్వే నంబర్లు 186, 191, 334లలో ఉన్న ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతోందని బాచుపల్లి రెవెన్యూ అధికారులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. ఇప్పటికే కొంత భూమి అన్యాక్రాంతమైందని, మిగిలిన స్థలానికైనా వెంటనే రక్షణ కల్పించాలని కోరారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాలతో రెవెన్యూ సిబ్బందితో కలిసి హైడ్రా బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టాయి.సర్వే నంబర్ 334లో ఇప్పటికే 4 ఎకరాల భూమిలో శాశ్వత నివాసాలు వెలిసినట్లు అధికారులు గుర్తించారు. ఆ నిర్మాణాల జోలికి వెళ్లకుండా, మిగిలిన 13 ఎకరాల స్థలంలో ఉన్న తాత్కాలిక షెడ్లను తొలగించారు. అనంతరం ఆ భూమి చుట్టూ ఫెన్సింగ్ వేసి, ప్రభుత్వ స్థలమంటూ హైడ్రా బోర్డులను ఏర్పాటు చేశారు.



## తెలంగాణలో సహకార సంఘాల పాలకవర్గాలు రద్దు..

**టెస్కాబ్, డీసీసీబీలకు ఇన్‌చార్జిలుగా ప్రభుత్వ అధికారులు**

**పాత కమిటీల కొనసాగింపు ఉత్తర్వులను రద్దు చేసిన సర్కార్**

**కొత్త జిల్లాలు, మండలాల వారీగా పునర్వ్యవస్థీకరణకు కసరత్తు**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకార వ్యవస్థలో కీలక మార్పులు చేపట్టింది. రాష్ట్ర సహకార కేంద్ర బ్యాంకు (టెస్కాబ్), జిల్లా సహకార కేంద్ర బ్యాంకులు (డీసీసీబీ), ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) పాలక వర్గాలను తక్షణమే రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రద్దయిన పాలకవర్గాల స్థానంలో ప్రభుత్వ అధికారులను ఇన్చార్జిలుగా నియమిస్తూ సహకార శాఖ ఆదేశాలు వెలువరించింది.వివరాల్లోకి వెళితే, రాష్ట్రంలోని 9 డీసీసీబీలు, 904 పీఏసీఎస్‌లు, టెస్కాబ్ పాలక మండళ్ల పదవీకాలం ఈ ఏడాది ఫిబ్రవరిలోనే ముగిసింది. దీంతో అప్పటి పాలకవర్గాలనే 'పర్సన్ ఇన్చార్జి మేనేజింగ్ కమిటీలు'గా కొనసాగిస్తూ ఫిబ్రవరి 14న ప్రభుత్వం ఆరు నెలల పాటు గడువు పొడిగించింది. ఆ తర్వాత ఆగస్టు 14న ఆ గడువును నిరవధికంగా పొడిగిస్తూ మరో జీవో జారీ చేసింది.తాజాగా, ఆ జీవోను రద్దు చేస్తూ ఈ సంస్థలన్నింటికీ అధికారులను ఇన్చార్జిలుగా నియమించారు. కొత్త జిల్లాలకు అనుగుణంగా డీసీసీబీలను, కొత్త మండలాల ప్రకారం పీఏసీఎస్‌లను పునర్వ్యవస్థీకరించేందుకు ప్రభుత్వం కొంత కాలంగా కసరత్తు చేస్తోంది. ఈ ప్రక్రియను వేగవంతం చేయడంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. పునర్వ్యవస్థీకరణ పూర్తయ్యాకే కొత్త పాలకవర్గాలకు ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది.

## ప్రతి ఇల్లూ ఒక గ్రంథాలయంగా మారాలి

**పుస్తక పఠనంతోనే సమాజంలో మార్పు సాధ్యం: మంత్రి జూపల్లి కృష్ణారావు**



కవాడిగూడ, డిసెంబరు 20: సమాజాన్ని సరైన దిశలో నడిపించే శక్తి పుస్తక పఠనానికే ఉందని, ప్రతి ఇల్లూ ఒక గ్రంథాలయంగా మారాలన్నదే ప్రభుత్వ ఆకాంక్ష అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన 38వ హైదరాబాద్ బుక్‌ఫెయిర్‌ను మంత్రి జూపల్లి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా 'పునాస' మ్యాగజైన్‌ను ఆవిష్కరించారు.ఆధునిక సాంకేతికత, సోషల్ మీడియా ప్రభావం పెరుగుతున్న ఈ కాలంలోనూ సుమారు 15 లక్షల మంది బుక్‌ఫెయిర్‌ను సందర్శించడం శుభపరిణామమని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం విద్యావ్యవస్థ మార్కులు, ర్యాంకులకే పరిమితమై వ్యక్తిత్వ నిర్మాణాన్ని విస్మరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత తరాల ఆలోచనా విధానం, విలువలు క్రమంగా తగ్గిపోతున్నాయని, కేవలం ఉద్యోగం, సంపాదనకే ప్రాధాన్యం ఇస్తూ మనిషి తన జీవిత లక్ష్యాన్ని మర్చిపోతున్నాడని అన్నారు. ఈ పరిస్థితి మారాలంటే గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రలు, విలువలతో కూడిన పుస్తకాలను చదవాల్సిన అవసరం ఉందని జూపల్లి స్పష్టం చేశారు.పుస్తక ప్రదర్శనలు హైదరాబాద్‌కే పరిమితం కాకుండా రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి తెలిపారు. ఇందుకోసం సాంస్కృతిక శాఖ ద్వారా రూ.3 కోట్లు కేటాయిస్తున్నట్టు ప్రకటించారు. గ్రామీణ, మండల స్థాయి గ్రంథాలయాలకు మంచి పుస్తకాలు అందించేందుకు తక్షణమే రూ.కోటి మంజూరు చేస్తున్నట్టు వెల్లడించారు. ప్రజల్లో సామాజిక చైతన్యం పెంపొందించేందుకు త్వరలో 'ప్రభాతభేరి' అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్టు తెలిపారు. హైదరాబాద్ బుక్‌ఫెయిర్‌కు శాశ్వత స్థలం కేటాయించే అంశంపై ముఖ్యమంత్రితో చర్చించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ సోషల్ మీడియా ఇచ్చే సంతృప్తి తాత్కలికమని, పుస్తకాల ద్వారా లభించే జ్ఞానం మాత్రమే శాశ్వతమని అన్నారు. ఎన్ని సాంకేతిక మార్పులు వచ్చినా పుస్తకానికి ఉన్న ప్రాధాన్యం తగ్గదని చెప్పారు. ఆధ్యాత్మికత, చరిత్ర, సాహిత్యం, సాంకేతికత వంటి అన్ని అంశాలకు సంబంధించిన పుస్తకాలు ఒకేచోట లభించే ఈ బుక్‌ఫెయిర్‌ను నగరవాసులు కుటుంబ సమేతంగా సందర్శించాలని సూచించారు.హైదరాబాద్ బుక్‌ఫెయిర్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ యాకుబ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రియాజ్, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ బాలాచారి, సీనియర్ పాత్రికేయుడు కె.రామచంద్రమూర్తి, బుక్‌ఫెయిర్ ప్రధాన కార్యదర్శి ఆర్.వాసు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ చిత్రాల కేంద్రంగా హైదరాబాద్

**హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్‌ఫిల్మ్ ఫెస్టివల్‌కు ఘన ఆరంభం**

హైదరాబాద్: సినిమా రంగంలో హైదరాబాద్ దేశంలోనే కీలకమైన ఫిల్మ్ ప్రొడక్షన్ హబ్‌గా వేగంగా ఎదుగుతోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. నగరంలోని ప్రసాద్ మల్టీప్లెక్స్‌లో శుక్రవారం నిర్వహించిన హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్‌ఫిల్మ్ ఫెస్టివల్‌ను ఆయన మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి ప్రారంభించారు. తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్‌రాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జ్యోతిప్రజ్వలన చేసి ఉత్సవాన్ని ప్రారంభించిన అనంతరం మంత్రులు చిత్ర పరిశ్రమ ప్రతినిధులతో మాట్లాడారు.ఈ సందర్భంగా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ, హైదరాబాద్‌లో తొలిసారిగా నిర్వహిస్తున్న ఈ అంతర్జాతీయ షార్ట్‌ఫిల్మ్ ఫెస్టివల్ భవిష్యత్తులో ఒక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సినిమా రంగ అభివృద్ధికి పూర్తి స్థాయిలో సహకారం అందిస్తోందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా హైదరాబాద్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందని, ఇక్కడ నిర్వహించే సాంస్కృతిక, సినీ ఉత్సవాలకు అంతర్జాతీయ స్థాయిలో స్పందన లభిస్తోందని చెప్పారు.ఈ ఫెస్టివల్‌కు భారత్‌తో పాటు స్పెయిన్, ఈజిప్ట్, యూకే, యూఎస్ఏ, దక్షిణ కొరియా వంటి పలు దేశాల నుంచి మొత్తం 704 షార్ట్‌ఫిల్మ్ ఎంట్రీలు రావడం విశేషమని మంత్రి పేర్కొన్నారు. ఇది హైదరాబాద్‌కు అంతర్జాతీయ సినీ వేదికగా ఉన్న ఆదరణకు నిదర్శనమని అభిప్రాయపడ్డారు. ఇలాంటి వేదికలు యువ దర్శకులు, కొత్త ప్రతిభకు అవకాశాలు కల్పిస్తాయని, తెలుగు చిత్ర పరిశ్రమతో పాటు స్వతంత్ర సినిమా ఉద్యమానికి బలాన్ని చేకూరుస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రియాంక, దర్శకులు ఉమామహేశ్వరరావు, నర్సింగరావు, ఆనంద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపు

వాదించారు.అయితే ఈ అభ్యర్థనను ధర్మాసనం తోసిపుచ్చింది. "పోలీసు విచారణ కోసమే ప్రభాకర్‌రావు వచ్చారు. విచారణ పూర్తయ్యాక రిమాండ్‌కు పంపాల్సిన అవసరం ఏముంది?" అని జస్టిస్ నాగరత్న ప్రశ్నించారు. రిమాండ్ ప్రతిపాదనను తిరస్కరిస్తూ, "ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం విషయంలో ప్రభుత్వం ఎందుకు అంతగా భయపడుతోంది? ఎలాంటి తప్పు చేయనప్పుడు ఎవరో ఫోన్ వింటే ఏమవుతుంది?" అని వ్యాఖ్యానించారు.పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాదులు రంజిత్‌కుమార్, దామా శేషాద్రినాయుడు వాదనలు వినిపించారు. ప్రభాకర్‌రావు వయసు 69 ఏళ్లు, కేన్సర్ నుంచి కోలుకున్న వ్యక్తి అని గుర్తుచేశారు. ఉదయం నుంచి రాత్రి వరకు రోజుకు 12 గంటల పాటు విచారణ పేరుతో కూర్చోబెట్టి వేధిస్తున్నారని ఆరోపించారు. అదే ప్రశ్నలను పదేపదే అడుగుతూ మానసికంగా కుంగదీసే విధంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఇది దర్యాప్తు కాదని, 'చైనీస్ టార్చర్' తరహా వేధింపులని వాదించారు. 30 ఏళ్లుగా ప్రజాసేవ చేసిన సీనియర్ అధికారిని ఇలా వేధించడం దుర్మార్గమని వ్యాఖ్యానించారు.ం

## 'కేసీఆర్ ఎలా ఉన్నారు?'..

**బీఆర్ఎస్ ఎంపీలను అడిగి తెలుసుకున్న ప్రధాని**

పార్లమెంట్‌లో ప్రధానితో భేటీ అయిన బీఆర్ఎస్ ఎంపీలుసిరిసిల్ల-కోరుట్ల జాతీయ రహదారి విస్తరణపై వినతిపత్రంప్రధాని ఆసక్తిపై రాజకీయ వర్గాల్లో మొదలైన చర్చబీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు ఆరోగ్యంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేకంగా ఆరా తీశారు. తనను కలిసిన బీఆర్ఎస్ ఎంపీలతో "కేసీఆర్ ఎలా ఉన్నారు? ఆరోగ్యం ఎలా ఉంది? జాగ్రత్తగా చూసుకోమని చెప్పండి. ఈ మాట నేను ప్రత్యేకంగా చెప్పానని ఆయనకు తెలియజేయండి" అని మోదీ సూచించారు.శుక్రవారం పార్లమెంట్‌లోని ప్రధాని కార్యాలయంలో బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు కేఆర్ సురేశ్‌రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, దామోదర్‌రావు ఆయనతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సిరిసిల్ల వరకు నిర్మిస్తున్న జాతీయ రహదారి-365బిని వేములవాడ మీదుగా కోరుట్ల వరకు పొడిగించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ అంశాన్ని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇప్పటికే కేంద్రం దృష్టికి తెచ్చారని, గతంలో కేంద్ర మంత్రి ఒకరు హామీ ఇచ్చారని వారు ప్రధానికి గుర్తుచేశారు. ఈ రహదారి విస్తరణతో వేములవాడ క్షేత్రానికి ఆధ్యాత్మిక పర్యాటకం పెరుగుతుందని వివరించారు.ఈ క్రమంలో మిడ్ మానేరుపై ధవళేశ్వరం తరహాలో రోడ్ కమ్ రైల్ బ్రిడ్జి నిర్మించాలని, మనోహరాబాద్-కొత్తపల్లి రైల్వే ప్రాజెక్టు పనుల్లో సహకరించాలని కూడా వారు విజ్ఞప్తి చేశారు. ఈ అంశాలన్నీ విన్న తర్వాత ప్రధాని మోదీ.. కేసీఆర్ బాగోగుల గురించి ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు.

## అసెంబ్లీ శీతాకాల సమావేశాలకు కసరత్తు

భావిస్తున్నట్లు సమాచారం. ఈ అంశం ప్రస్తుతం న్యాయస్థానం పరిధిలో ఉన్నందున తీర్పు వచ్చే వరకు వేచిచూడాలా? లేక రాజకీయ ఏకాభిప్రాయంతో ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలా? అనే అంశాలపై చర్చించనున్నారు.ఇక గత అసెంబ్లీ సమావేశాల అనంతరం ప్రభుత్వం జారీ చేసిన ఏడు ఆర్డినెన్స్‌ల స్థానంలో ఆయా బిల్లులను సభలో ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. ఇందులో జీహెచ్ఎంసీ చట్ట సవరణలకు సంబంధించిన రెండు బిల్లులు, మున్సిపాలిటీల చట్ట సవరణ, ప్రభుత్వ ఉద్యోగుల నియామకాలువేతనాలకు సంబంధించిన చట్ట సవరణ, కాంట్రాక్ట్ మరియు పార్ట్‌టైమ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ బిల్లు, తెలంగాణ జీఎస్టీ సవరణ బిల్లు, ప్రైవేట్ యూనివర్సిటీల చట్ట సవరణ బిల్లులు ఉన్నాయి. ఈ బిల్లులపై చర్చించి ఆమోదం పొందే అవకాశం ఉంది.ఇటీవల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల పాలక మండళ్లను ప్రభుత్వం రద్దు చేసిన నేపథ్యంలో, వాటికి ఎన్నికలు నిర్వహించాలన్న అంశంపై కూడా అనధికార మంత్రివర్గ సమావేశంలో చర్చించనున్నట్లు తెలుస్తోంది. అసెంబ్లీ సమావేశాల అజెండా, కీలక బిల్లులు, ఎన్నికల నిర్ణయాలతో ఈ శీతాకాల సమావేశాలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకోనున్నాయి.

## నిజాయితీ, నైతికతే ప్రభుత్వ సేవలకు పునాది

సమానత్వం అనే రాజ్యాంగ ఆదర్శాలు కమిషన్ల విధి నిర్వహణలో అత్యంత కీలకమని చెప్పారు.కమిషన్లు సమానత్వం, న్యాయాన్ని ప్రోత్సహిస్తూ మార్పులకు ప్రతినిధులుగా నిలవాలని సూచించారు. నిజాయితీ, చిత్తశుద్ధి విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. నైపుణ్యాలు, సామర్థ్యాల్లో లోటును శిక్షణ ద్వారా సరిదిద్దుకోవచ్చని, కానీ సమగ్రత లోపం వల్ల ఎదురయ్యే సవాళ్లను అధిగమించడం కష్టమని అభిప్రాయపడ్డారు.ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నించే యువతలో అణగారిన, బలహీన వర్గాల ప్రజల కోసం పనిచేయాలన్న తపన ఉండాలని రాష్ట్రపతి సూచించారు. ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతున్న నేపథ్యంలో అన్ని స్థాయిల్లో సమర్థమైన పాలనా వ్యవస్థలు అవసరమని పేర్కొన్నారు.టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో యూపీఎస్సీ ప్రతినిధులు, వివిధ రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ల చైర్మన్లు పాల్గొన్నారు.రాష్ట్రపతి నిలయంలో ఉద్యాన్ ఉత్సవ్రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుక్రవారం రాష్ట్రపతి నిలయంలో ఉద్యాన్ ఉత్సవ్ రెండో ఎడిషన్‌ను ప్రారంభించారు. భారతదేశ హరిత సంప్రదాయాలు, సుస్థిర వ్యవసాయ విధానాలు, సామాజిక భాగస్వామ్యాన్ని ప్రతిబింబించే ఈ ఉత్సవం 2026 జనవరి 3 నుంచి 11 వరకు నిర్వహించనున్నారు. ప్రతి రోజు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు సందర్శకులకు ఉచిత ప్రవేశం ఉంటుంది.వ్యవసాయ శాఖతో కలిసి నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్ (మేనేజ్) ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా ప్రకృతి పరిరక్షణ, పర్యావరణంపై ప్రజల్లో అవగాహన పెంపొందించనున్నారు.

# కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలోని మూడు భాగాలుగా విభజించడాన్ని వ్యతిరేకిస్తూ శాంతియుత నిరసన

## జనసేన పార్టీ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్



కూకట్ పల్లి, డిసెంబర్ 19(వాయిస్ టుడే): గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో డివిజన్ల తాజా పునర్విభజనలో భాగంగా కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలోని మూడు భాగాలుగా విభజించవద్దని డిమాండ్ చేస్తూ జనసేన నాయకులు ప్రేమకుమార్ శాంతియుత నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం కేపిహెచ్‌బీ రోడ్ నెంబర్ -1లోని గాంధీ విగ్రహం వద్ద, జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజన ప్రక్రియలో ఆసియా ఖండంలోనే అతిపెద్ద నివాస కాలనీల్లో ఒకటైన కేపిహెచ్‌బీ కాలనీని మూడు ముక్కలుగా విభజించడాన్ని వ్యతిరేకిస్తూ కాలనీ వాసులు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ హాజరై ప్రజలతో కలిసి నిరసనలో పాల్గొని తమ పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రేమకుమార్ మాట్లాడుతూ, కేపిహెచ్‌బీ కాలనీని విభజించడం వల్ల పరిపాలనలో గందరగోళం, ప్రజలకు మౌలిక సదుపాయాల విషయంలోను ఇబ్బందులు, అభివృద్ధి కార్యక్రమాల అమలులోను అసమానతలు ఏర్పడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. కాలనీ ఒకే డివిజన్‌గా కొనసాగితేనే ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని, ప్రజల ఐక్యతను దెబ్బతీయకుండా అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వంపై ప్రజాస్వామ్యబద్ధమైన ఒత్తిడి తీసుకువస్తూ, కేపిహెచ్‌బీ కాలనీని ఒకే డివిజన్‌గా కొనసాగించేలా శతవిధాల ప్రయత్నాలు చేస్తామని, అదేవిధముగా నియోజక వర్గం లో ఉన్న వివిద డివిజన్లలోని సమస్యల పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తున్నామని అవసరమైతే ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ప్రజల అభిప్రాయాలను పక్కన పెట్టి తీసుకున్న నిర్ణయాలను జనసేన పార్టీ ఎప్పటికీ వ్యతిరేకిస్తుందని ఆయన తెలిపారు. కేపిహెచ్‌బీ కాలనీ ప్రజల ఐక్యతను కాపాడుతూ, వారి హక్కుల కోసం పోరాడటం జనసేన పార్టీ బాధ్యతగా కొనసాగుతుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ శాంతియుత నిరసన కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, కలిగినీడి ప్రసాద్, పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు తదితరులు పాల్గొని తమ సంఘీభావం ప్రకటించారు. అలాగే పెద్ద సంఖ్యలో కేపిహెచ్‌బీ కాలనీ వాసులు, వివిద పార్టీ నాయకులు జనసేన కార్యకర్తలు హాజరై నిరసనను చేశారు.



భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యనిర్వహణ అధ్యక్షులుగా నియమితులైన నితిన్ నబీన్ ని శుక్రవారంరోజు డిల్లీ లో భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన బీజేవైఎం రాష్ట్ర నాయకులు తెలంగాణ సంపత్ తదితరుల దృశ్యం.

– ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి)

## జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

### రాజీయే రాజమార్గం: బాలానగర్ ఏసీపీ పింగలి నరేష్ రెడ్డి



కూకట్ పల్లి, డిసెంబర్ 19(వాయిస్ టుడే): ఈ నెల 21 వ తేదీన జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని బాలానగర్ ఏసీపీ పింగలి నరేష్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా త్వరితగతిన, ఇరువైపుల సమ్మతితో సమస్యలను పరిష్కరించుకునే అవకాశం అందుబాటులో ఉందని తెలిపారు. రాజీ చేసుకునే అవకాశమున్న వివిధ రకాల కేసులు క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితం కుటుంబ సమస్యలకు సంబంధించిన కేసులు, డ్రంకన్ డ్రైవ్, మోటారు వాహన చట్ట ఉల్లంఘనలు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం తదితర కేసులు పరిష్కరించుకోవచ్చు అని వివరించారు. కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృథా చేసుకోవద్దని అన్నారు. న్యాయశాఖ అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు.

## మహానుభావుడు కొరివి కృష్ణస్వామికి ఘన నివాళులు



పటాన్ చెరు : కొరివి కృష్ణస్వామి వర్ధంతి సందర్భంగా, పటాన్‌చెరు పట్టణంలోని ముదిరాజ్ భవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో MDR ఫౌండేషన్ కో%-%ఫౌండర్, సమాజ సేవకులు, BRS పార్టీ నాయకులు మాద్రి ప్రిథ్వీరాజ్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాద్రి ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ హైదరాబాద్ నగరానికి తొలి మేయర్‌గా సేవలందించిన కొరివి కృష్ణస్వామి సమాజ అభ్యున్నతికి జీవితాంతం అంకితమైన మహానేత అని గుర్తు చేశారు. విద్య, సామాజిక న్యాయం, హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడిన నాయకుడిగా అనేక తరాలకు ఆయన ఆదర్శంగా నిలిచారని తెలిపారు. ప్రజల మధ్య ఐక్యత, ఆత్మగౌరవం, సమానత్వ భావనలను పెంపొందించడంలో కొరివి కృష్ణస్వామి సేవలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుచుకుంటూ సమాజ సేవను కొనసాగించడమే నిజమైన నివాళి అని అన్నారు.



## బడుగుల లీడర్ కొర్వి కృష్ణ స్వామి

### నీలం మధు ముదిరాజ్..

**ఆ వీరుడు గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు,పాత్రికేయుడు, రచయిత, విద్యావేత్త బహుముఖ ప్రజ్ఞాశీలి..**

**ఆ మహనీయుడి కృషితోనే హైదరాబాద్ మాస్టర్ ప్లాన్ ఏర్పడింది..**

**కలిసికట్టుగా ముందుకు కదిలి బలపడదాం: నీలం మధు ముదిరాజ్..**

పటాన్ చెరు (వాయిస్ టుడే న్యూస్ ) శుక్రవారం కొరవి కృష్ణస్వామి ముదిరాజ్ వర్ధంతి పురస్కరించుకొని చిట్కుల్లోని ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన నీలం మధు. హైదరాబాద్ నగర మేయర్ గా పని చేసి ఆయన ముందుచూపుతో చేసిన నగర మాస్టర్ ప్లాన్ చిరస్థాయిగా నిలిచిపోయింది అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగుల ముద్దుబిడ్డ మహానేత కొర్వి కృష్ణస్వామి అని, ఆయన ఒక గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, రచయిత, పాత్రికేయడు, విద్యావేత్త, బహుముఖ ప్రజ్ఞాశీలి అని ఆయన బహుజనుల పక్షాన ఉండి వారి అభివృద్ధికి ఎంతో కృషి చేశాడన్నారు. ఆ మహానేత ఆశయాలను ఆయన స్ఫూర్తితో మనమంతా కలిసి ముందుకు తీసుకెళ్దాం అని పిలుపునిచ్చారు.



## అన్నదానం.. ఎంతో పుణ్యకార్యం

కాచిగూడ, డిసెంబర్ 19: ఆకలితో ఉన్న వారికి అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని భజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు అన్నారు. పవిత్ర అమమాస్య పర్వదినం సందర్భంగా శుక్రవారం నల్లపోచమ్మ ఆలయం వద్ద ఆన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అలాంటిది పదిమందికి పంచి పెట్టడమే మహాదానమని అన్నారు. బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక సేవా కార్యక్రమాలు, మతపరమైన సేవలకు తన నిబద్ధతను కొనసాగిస్తుంన్నారు. కార్యక్రమంలో రాఘవ, సతీష్, జగదీష్, ప్రవీణ్ యాదవ్, వీరేందర్, ఆవస్థి, రామేశ్వర్ మిశ్రా, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



## విద్యకున్న శక్తి ఏ ఆయుదానికి లేదు

### రిటైర్డ్ ఐపీఎస్ ఆఫీసర్ వివి లక్ష్మీ నారాయణ

కాచిగూడ, డిసెంబర్ 19: సమాజంలో విద్యకున్న శక్తి ఏ ఆయుదానికి లేదని రిటైర్డ్ ఐపిఎస్ ఆఫీసర్ వి.వి. లక్ష్మీనారాయణ అన్నారు. తెలంగాణ యువతి మండలి, ఎ.శ్యామలదేవి జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం బర్కత్పురలోని యువతి మండలి ఆడిటోరియంలో ఘనంగా జరిగాయి. యువతి మండలి అధ్యక్షురాలు పద్మజ మల్లిఖార్జున్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి వి.వి. లక్ష్మీనారాయణ ముఖ్యఅతిధిగా పాల్గొని కళాశాల మ్యాగ్జిన్ను ఆవిష్కరించారు. క్రీడా, సాంస్కృతిక, విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్స్, మెడల్స్, బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సరైన లక్ష్యాల్ని ఎంచుకుని శ్రమించి వాటిని చేరుకోవాలని సూచించారు. సమయం అన్నది చాలా ముఖ్యమని, సమయాన్ని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సోషల్ మీడియా అనేది చాలా ప్రమాదకరమైందని, దీనిపట్ల నేటి యువత జాగ్రత్తగా ఉండాలని అన్నారు. సోషల్ మీడియాకు కేటాయించే సమయాన్ని న్యూస్ పేపర్ చదవడం అలవాటు చేసుకుంటే ఉజ్వలమైన భవిష్యత్తు మీ ముందు ఉంటుందని సూచించారు. ఫేస్బుక్లలో, ఇతర సోషల్ మీడియాలో ఫోటోలు పెట్టవద్దని, ముఖ్యంగా బాలికలు తమ ఫోటోలను పెట్టి ప్రమాదాలను కొని తెచ్చుకోవద్దని అన్నారు. భవిష్యత్ అంతా యువతరానిదే అని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్, తెలంగాణ యువతి మండలి కార్యదర్శి నివేదిత కుమార్, ఉపాధ్యక్షురాలు ముక్తేవి భారతి, ప్రిన్సిపల్ ఐవిఎస్ హేమ మాలిని, లెక్చరర్స్, యువతి మండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## విజన్ 2047 ప్రొఫెషనల్స్ ఫౌండేషన్ ప్రథమ వార్షికోత్సవం

హైదరాబాద్: డిసెంబర్ 19 (వాయిస్ టూ డే) భారత దేశాన్ని 2047 వరకు ఒక అవినీతి రహిత చదువుతో కూడిన ఆరోగ్య కరమైన దేశంగా తయారుచేయడమే లక్ష్యంగా విజన్ 2047 ప్రొఫెషనల్ ఫౌండేషన్ పనిచేస్తుంది అని ఫౌండర్ ప్రెసిడెంట్ డా. హరిచరణ్ అన్నారు. విజన్ 2047 ప్రొఫెషనల్ ఫౌండేషన్ మొదటి వార్షికోత్సవ సందర్భంగా సమాజ సేవలో కమ్యూనిటీ కొరకు ఎవరైతే కృషి చేశారో అలాంటి వారిని గుర్తించి వారికి లైఫ్ టైమ్ అవార్డులు ఇవ్వడం జరిగిందన్నారు.అందులో భాగంగాఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. హరిచరణ్ ఆధ్వర్యంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ను లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డుతో సత్కరించారు.

ఈ సందర్భంగా మందకృష్ణ మాట్లాడుతూ భారత రాజ్యాంగమే మనకు అత్యున్నతమని, దానికి అనుగుణంగానే పారిశ్రామిక, ఆర్థిక ప్రగతి, మెరుగైన విద్య, ఆరోగ్య భారత్ కోసం విజన్-2047 ప్రణాళికలు రూపొందించి, కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి డా. పుట్ట పాండు రంగయ్య, సమన్వయ కార్యదర్శి జి.విజయ హరిచరణ్, కోశాధికారి నల్లారి రాజేందర్ , ప్రవీణ్ కుమార్ యాదవ్, విజయేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం యధావిధిగా ప్రజావాణి

### – యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో..( వాయిస్ టుడే ప్రతినిది) :- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సోమవారం యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పేర్కొన్నారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ నెల 22వ తేదీ (సోమవారం) నుండి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ హనుమంత రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉండడం వల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ముగిసినందున ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.

# విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన చర్యలు, ముందు జాగ్రత్తలపై సంబంధిత శాఖల యంత్రాంగానికి పూర్తి అవగాహన ఉండాలి

## :-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ( వాయిస్ టుడే ప్రతినిధి) :- జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో వరదలు, పరిశ్రమల ప్రమాదాల నివారణపై ఈనెల 22న నిర్వహించు మాక్ ఎక్సర్సైజ్ గురించి శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఎన్ డిఎంఏ (నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ) డైరెక్టర్ సుధీర్ బాల్, తెలంగాణ ఫైర్ సర్వీస్ డైరెక్టర్ నారాయణరావు, సంబంధిత శాఖల అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు మాట్లాడుతూ వరదలు, పరిశ్రమల, రహదారుల ప్రమాదాలే కాక వివిధ రకాలుగా జరిగే విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన చర్యలు, ముందు జాగ్రత్తలపై సంబంధిత శాఖల యంత్రాంగానికి పూర్తి అవగాహన ఉండాలన్నారు. వరదల సమయంలో ప్రజలను అప్రమత్తం చేయడం,వరద నీటిలో చిక్కుకున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించి రిలీఫ్ క్యాంపులలో అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుందన్నారు. వివిధ ప్రమాదాల్లో గాయపడ్డ క్షతగాత్రులకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు వైద్య బృందాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. విపత్తు సమయంలో నీటిపారుదల, విద్యుత్, రహదారుల, పోలీస్, వైద్య, పౌరసరఫరాల, తదితర శాఖల అధికారులు సమన్వయంతో పని చేసేందుకు ఏటా మాక్ ఎక్సర్సైజ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, డిఆర్ఓ జయమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీవో శేఖర్ రెడ్డి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మీడియా అవసరం లేదు బహిరంగ వేలం నిర్వహిస్తా అంతా నా ఇష్టం

## శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవస్థాన ఈవో లావణ్య



పటాన్ చెరు : మండలంలోని ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో గల శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవస్థానంలో ఈవో కార్యనిర్వాహన అధికారి లావణ్య ఆధ్వర్యంలో కొబ్బరికాయల షాపు మరియు పూల దుకాణం బహిరంగ వేలం నిర్వహించారు మీడియాకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు అంతా నా ఇష్టం అలా అడుగుతే యూట్యూబ్ ఛానల్స్ అవసరం లేదు గుడికి ఆదాయము కావాలి మీడియా అవసరం లేదు అంతా నా ఇష్టం అనే వ్యవహారంలో నడుస్తున్న కార్యనిర్వాహన అధికారి వ్యవహారం నిర్వహించారు గుడికి అభివృద్ధి ఏమాత్రం లేదు 60 రోజులకు ఉండి ఆదాయం 30 నుంచి 40 లక్షల అంచనా అదాయం వస్తుంది భక్తులకు కనీసం వసతి మరుగుదొడ్లు అన్నదాన పాల్గొన్న భక్తులకు సాంప్రదాయపద్ధంగా కూర్చునే సౌకర్యాలు లేదు ఇష్టా రాజ్యాంగ ఒక ఫంక్షన్ లో తిన్నట్టు అన్నదానం ఏర్పాటు చేస్తున్నారు దాతల సహకారంతో రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులకు ఎలాంటి వసతి లేదు నాయకులకు అడ్డగా శ్రీ గణేష్ గడ్డ దేవస్థానం బర్త్ డే పార్టీలకు అడ్డగా మారి కందువలకే అంకితమైన గణనాథుడి క్షేత్రం గణపయ్య నువ్వే చెప్పాలి మరి ఇలాంటిది ఎక్కడ జరగ లేనిది శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవస్థానంలో జరుగుతుంది. భక్తులకు సుమారు ఆదివారం మంగళవారం 30 నుండి 50 వేల వరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు వారికి కనీసం మంచినీటి సౌకర్యము ప్రదర్శనలు చేసే భక్తులకు మంచినీటి సౌకర్యం లేదు వంటశాల నుండి వచ్చే పొగ ద్వారా ఇబ్బందులు పడుతున్నారు ప్రదక్షిణలు చేసే భక్తులు

అన్న ప్రసాద వితరణ లో పాల్గొనే భక్తులు ఎక్కడపడితే అక్కడ కూర్చోవడానికి ఇబ్బందికరంగా ఉంది చాలామంది భక్తులు ఒక టెంటు వేసి శుభ్రంగా బయట పెడితే బాగుంటది భక్తులు తెలియజేస్తున్నారు అన్నదాన సత్రం అయ్యేవరకు అంటున్నారు అన్ని రకాల గుడికి ఆదాయం వస్తున్న అభివృద్ధిలో శూన్యం అధికారి నిర్లక్ష్యం వల్లనే భక్తులు ఆవేద వ్యక్తం చేస్తున్నారు ఈరోజు జరిగిన బహిరంగ వేలంలో గ్రామ ప్రజలు కూడా 10% లేని వేలం నిర్వహించారు ఆదాయం వస్తే చాలు భక్తులతోటి నాకేం సంబంధం అనే విధంగా మాట్లాడుతున్న కార్యనిర్వాహన అధికారి ఈవో లావణ్య.



## రంగుల అన్వేషణలో ప్రతిభా ప్రదర్శన

పటాన్ చెరు (వాయిస్ టుడే న్యూస్): జీఎస్ హెచ్ఎస్ లోని లలిత కళల విభాగం ఆధ్వర్యంలో రంగు అధ్యయన కోర్సు ఫలితాలను ప్రదర్శించే ప్రదర్శనను శుక్రవారం విజయవంతంగా నిర్వహించారు. ఇందులో రంగు సిద్ధాంతం, దాని వ్యక్తీకరణ వినియోగాల యొక్క లోతైన విశ్లేషణను ప్రతిబింబించేలా విద్యార్థులు కళాకృతులను ప్రదర్శించారు. రంగుల ప్రాథమిక అంశాలు, రంగు ప్రణాళిక, దృశ్య సంభాషణలో వాటి పాత్ర యొక్క సమగ్ర అధ్యయనం ద్వారా అభివృద్ధి చేసిన వాటిని ప్రదర్శించారు. పాఠ్యాంశాలలో భాగంగా, విద్యార్థులు లియోనార్డో డా విన్సీ, పాబ్లో పికాసో, విన్సెంట్ వాన్ గోహ్, సాల్వడార్ డాలీ, రాజా రవివర్మ, జామిని రాయ్ వంటి ప్రముఖ కళాకారులచే ప్రేరణ పొందిన మాస్టర్ కలర్ స్కీములను విశ్లేషించి సాధన చేశారు. ఈ కోర్సు చరిత్ర పూర్వం నుంచి వర్తమాన కాలం వరకు కళాత్మక సంప్రదాయాలను ప్రతిబింబించడమే గాక, భారతీయ, పాశ్చాత్య కళా ధోరణులను కలిగి ఉంది. ఇవన్నీ రంగుల వినియోగంపై విస్తృత చారిత్రక, సమకాలీన దృక్పథాన్ని విద్యార్థులకు అందించాయి. లలిత కళల విభాగం ఆచార్యుడు డాక్టర్ ఆదిశేషయ్య సాడే మార్గదర్శనంలో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనను గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు ప్రారంభించారు. జీఎస్ హెచ్ఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ శామ్యూల్ థరూర్, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి, కోర్సు సమన్వయకర్త డాక్టర్ లలిత సింధూరి తదితరులు విద్యార్థుల సృజనాత్మకత, కళాకృతులలో ప్రదర్శించిన విద్యాపరమైన నైపుణ్యాలను అభినందించారు. రంగును శక్తివంతమైన దృశ్య భాషగా విద్యార్థులు అర్థం చేసుకున్నందుకు, నిర్మాణాత్మక కళా విద్య యొక్క ప్రభావానికి ఈ ప్రదర్శన నిదర్శనంగా నిలిచింది.



## ప్రమాదాల అంచున పాఠశాల బస్సులు

### పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ మంజీరా పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి

పటాన్ చెరు (వాయిస్ టుడే న్యూస్): పరిమితికి మించి రెట్టింపు విద్యార్థులతో రవాణా వ్యవస్థ. డ్రైవర్ క్యాబిన్లో ఉపాధ్యాయులు హై స్కూల్ విద్యార్థులు, ఇద్దరు కూర్చవలసిన బస్సు సీట్లో నలుగురు విద్యార్థుల కుదింపు, కాళీ జాగా దొరికితే చాలు విద్యార్థులను ఒకరి పైన ఒకరు కూర్చుని పెట్టి బస్సు బాడీ అంతా చీమల పుట్టల వలె విద్యార్థుల సమూహం. పాఠశాలలు ప్రారంభ దశలో తనిఖీలు చేసి చేతులు దులుపుకుంటున్న మోటార్ వెహికల్ తనిఖీల అధికారులు. ఏదైనా ప్రమాదం జరిగితే తప్ప గుర్తుకురాని విద్యాసంస్థల బస్సుల తనిఖీలు. తనిఖీలు చేయాల్సిన అధికారులు చేతులెత్తేయడంతో పాఠశాల యాజమాన్యం ఆడింది ఆట పాడింది పాట ప్రమాణాలు బేఖాతారు, మూడు బస్సుల విద్యార్థులను ఒకే బస్సులో కుదింపు. పాఠశాల యాజమాన్యం రవాణా రుసుములు మొదటగ చెల్లించుకుని మీ ఇష్టం ఉంటే రండి లేదంటే మానేయండి, అధికారులు అంతా మా చేతిలో ఉన్నారు, అంటూ విద్యార్థుల తల్లిదండ్రులతో నిర్లక్ష్య సమాధానం.




## ఘనంగా లాంచ్ గర్ల్ పరిచయ కార్యక్రమం

హైద్రాబాద్ (వాయిస్ టుడే):గోల్కొండ లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో శుక్రవారం లాంచ్ గర్ల్ (లాంచ్ గర్ల్ ఫ్యూచర్ రెడీ) పరిచయ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. లాంచ్ గర్ల్ ఫౌండర్ అవేరల్ స్పెన్సర్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ జయవర్ధన్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.హుమేర సయీద్ తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు లాంచ్ గర్ల్ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమము ఇంచార్జ్ కిరణ్మయి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల టీచింగ్, నాన్ టీచింగ్, విద్యార్థినీ లు పాల్గొన్నారు.






## పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ప్రసాదాన్ని అందించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. (వాయిస్ టుడే ప్రతినిధి) :- హైదరాబాద్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు (ఎంఎల్సీ) మహేష్ కుమార్ గౌడ్ ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య శుక్రవారం రోజు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ప్రసాదాన్ని ఆయనకు అందజేశారు. ఇటీవల ఆలేరు నియోజకవర్గంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుచుకోవడంలో బీర్ల అయిలయ్య కీలక పాత్ర పోషించినందుకు, మహేష్ కుమార్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.అలాగే ఎల్లవేళలా పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తున్న ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ని ప్రత్యేకంగా అభినందించారు.కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## ఆశ్రమం నుంచి యువతి అదృశ్యం



సికింద్రాబాద్ (వాయిస్ టుడే):ఓ యువతి అదృశ్యమైన సంఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్సై చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం తార్నాక లోని ఆర్డిఎస్ శక్తి సదన్ లో ఆశ్రయం పొందుతున్న వి లక్ష్మీ ప్రసన్న(18) ఈనెల 17న ఆశ్రమం నుంచి తప్పించుకుని వెళ్లారు. ఇప్పటికి తిరిగి రాలేదు. ఈ మేరకు ఆశ్రమ నిర్వాహకులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తునట్లు ఎస్సై పేర్కొన్నారు. కాగా ఈ యువతి కి మతిస్థిమితం సరిగా లేదని, గతంలో పలు పర్యాయాలు ఆశ్రమంలో ఉండలేక పారిపోయిన సంఘటనలు ఉన్నాయన్నారు.

## రాష్ట్రంలో క్రీడలకు పెద్దపీట..

### ఒలింపిక్స్ పథకాలే లక్ష్యంగా సిఎం రేవంత్ రెడ్డి కృషి

### ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి




ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):- రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో నడుస్తున్న ప్రజా పాలనలో క్రీడల అభివృద్ధితో పాటు క్రీడాకారులకు కావాల్సిన ప్రోత్సాహాన్ని కూడా అందిస్తుందన్నట్టుగా చెప్పారు.

ఇండియన్ నేవీ డే సెలబ్రేషన్స్ లో భాగంగా ఎస్ ఎస్ ఎస్ యువసేన ఆధ్వర్యంలో నాచారం సీడీఎస్ బిల్డింగ్ లో 5వ కబడ్డీ పోటీలను పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలోని యువ క్రీడాకారులకు సీఎం రేవంత్ రెడ్డి కావాల్సిన ప్రోత్సాహం అందిస్తూ కావాల్సిన విధంగా తీర్చి దిద్దుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ అధ్యక్షుడు బండారి శ్రీకాంత్ గౌడ్,కృష్ణారెడ్డి, ప్రకాష్ రెడ్డి,హెచ్ఆర్ మోహన్,రామ్ రెడ్డి, నందికొండ కొండ శ్రీనివాస్ రెడ్డి,సెంట్ జాన్స్ స్కూల్ ప్రిన్సిపాల్ రామ్ రెడ్డి,ఇందిర స్కూల్ ప్రిన్సిపాల్ అన్వర్,రమణ రెడ్డి,నర్సింగ్ రావు,స్వామి,రమేష్ గౌడ్, వీ రాజు, రాజు రెడ్డి, నూతల కంటి రాజు, మహేష్ యాదవ్, కృష్ణ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి , నెమలి కొండ సునీల్ రెడ్డి, మహమ్మద్ అజీమ్, శ్రీమంత్ గౌడ్, గొల్లం నరేష్, జి రాకేష్, జి క్రాంతి కుమార్, సిహెచ్ నరేష్, రాజశేఖర్, సాహిద్, షరీఫుద్దిన్, ప్రవీణ్ గౌడ్, మధు గౌడ్, నర్సింగ్ రావు, టోనీ ఫ్రాన్సిస్, రేవంత్, ఉమా, చందు పాల్గొన్నారు.

# కేటీఆర్ విజయోత్సవ సభ.. ఆత్మీయ సమ్మేళనం.. అంటే అసమర్థుడి జీవ యాత్ర లా ఉంది

### - ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు బీర్ల అయిలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. (వాయిస్ టుడే ప్రతినిధి) :- కేటీఆర్ ను చూస్తే జాలేస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే,డీసీసీ అధ్యక్షుడు బీర్ల అయిలయ్య హైదరాబాద్ లోని సీఎల్పీ లో శుక్రవారం రోజు జరిగిన మీడియా సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సర్పంచ్ ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడిపోయినా ఆయన విజయోత్సవాలు,ఆత్మీయ సమ్మేళనాల పేరు జిల్లాల పర్యటనలకు వెళ్లడం చూస్తే నవ్వు వస్తుందన్నారు. అసమర్థుడి జీవ యాత్ర లాగా కేటీఆర్ టూర్లున్నాయని, ఓడిపోయిన సర్పంచ్ లను ఓదార్చడం కోసం ఆయన ఓదార్పు యాత్రలు చేస్తున్నట్లుందన్నారు. కవిత దెబ్బకు కూలిపోతున్న పార్టీని కాపాడుకోవడానికి కేటీఆర్ నానా పాట్లు పడుతున్నాడని,పార్టీ చిత్తుగా ఓడిపోయిన తర్వాత విజయోత్సవ సభలు నిర్వహిస్తున్న తీరు చూస్తుంటే కేటీఆర్ మానసిక స్థితి పైన డౌట్ వస్తుందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 12703 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ పార్టీ 8,335 సర్పంచ్ లను గెలుచుకుందని,..బీఆర్ఎస్ , బీజేపీ కలిపి 4,221 సర్పంచ్ లు గెలుచుకున్నారన్నారు. అంటే కాంగ్రెస్ పార్టీ కి 66 శాతం సీట్లు వచ్చాయి...కేటీఆర్ విజయోవత్సవ సభ నిర్వహించిన యాదాద్రి జిల్లాలో మొత్తం 480 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 290 చోట్ల విజయం సాధించారు..బీఆర్ఎస్ సర్పంచ్ లు 165 మంది, బీజేపీ వాళ్లు 13 మంది గెలిచారన్నారు.దాదాపు గా 60 శాతం సీట్లు కాంగ్రెస్ పార్టీ సాధించిందన్నారు. మరీ కేటీఆర్ ఎందుకు విజయోత్సవాలు, ఆత్మీయ సమ్మేళనాలు ఎందుకు నిర్వహించినట్లు..?..ఆడనో..ఇడనో గెలిచిన సర్పంచ్ లను కాపాడుకోవడం కోసం కేటీఆర్ తాపత్రయ పడుతున్నాడని,గ్రామాల్లో స్థానిక సమీకరణాల వల్ల కొన్ని చోట్ల బీఆర్ఎస్ వాళ్ల ను గెలిపించారన్నారు. కేసీఆర్ ఫామ్ హౌస్ నిద్ర, కేటీఆర్ గెస్ట్ హౌస్ పాలిటిక్స్ చూసిన తర్వాత ఆ సర్పంచ్ లు కూడా బీఆర్ఎస్ లో మిగలరని, అందుకే కేటీఆర్ హడావుడి సభలు నిర్వహించి వాళ్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డాడన్నారు. దౌర్జన్యం చేసి గెలిచారని కాంగ్రెస్ పైన కేటీఆర్ అర్థం పర్థం లేని మాటలుమాట్లాడుతున్నాడన,, పోలీసులతో కలిసి బెదిరించారని అనవసరమైన ఆరోపణలు చేయడం, కాంగ్రెస్ పార్టీ బెదిరింపులకు దిగి దౌర్జన్యాలు చేస్తే బీఆర్ఎస్ నుంచి సర్పంచ్ లు ఎలా గెలిచారు..?..మేం ప్రజాస్వామ్యయుతంగా వ్యవహారించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా 4 వేల మంది బీఆర్ఎస్ సర్పంచ్ లు గెలిచే వాళ్లా..?..పదేళ్లలో ప్రతిపక్షాల తరుపున గెలిచిన ఏ ఒక్కరిని పార్టీలో ఉండనివ్వకుండా ప్రలోభాలు పెట్టి, బెదిరించి బీఆర్ఎస్ లో చేర్చుకున్నారన్నారు..2019 లో జరిగిన సర్పంచ్ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ ఎన్నో అరాచకాలు చేసింది.. అయినా అప్పుడు మా కాంగ్రెస్ కార్యకర్తలు ఎదురొడ్డి నిలబడ్డారని,అధికారం పోయాక కేటీఆర్ సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడన్నారు.సర్పంచ్ ఎన్నికలు అత్యంత ప్రశాంతంగా జరిగాయి.. చిన్న చిన్న ఘటనలు తప్పితే



ఎక్కడా ఒక పెద్ద ఘర్షణ జరగలేదని,కేటీఆర్ మాత్రం నోటీకొచ్చిన ఆరోపణలు చేసి శునకానందం పొందుతున్నాడని,యాదాద్రి జిల్లాలో అంత అభివృద్ధి చేస్తే ఆలేరు, మునుగోడు, భువనగిరి లో ఎందుకు బీఆర్ఎస్ అభ్యర్థులను చిత్తుగా జనం ఓడించారన్నారు..? కేటీఆర్ పిచ్చి మాటలు వినడానికి తెలంగాణ ప్రజలు తెలివి తక్కువ వాళ్లు కాదు..కేటీఆర్.. నువ్వెన్ని ప్రయత్నాలు చేసిన బీఆర్ఎస్ ఇక లేదు.. నీ పార్టీ పని ఖతం..బీఆర్ఎస్ పడవకు కవిత పెద్ద బొక్క పెట్టింది.. అది నడి సముద్రం మునిగిపోయే నావ లాంటిదన్నారు. జిల్లా పరిషత్ ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తామని కేటీఆర్ కాకమ్మ కబుర్లు చెపుతున్నాడని,అప్పటి వరకు పార్టీ లో నీ పోస్టు ఉంటుందో ఊడుతుందో చూసుకో..కవిత ఒక వైపు, హరీష్ రావు మరో వైపు నీ పార్టీకి గుండు కొట్టే పనిలో ఉన్నారన్నారు.ముందు పార్టీని కాపాడుకో..ఆ తర్వాత నువ్వు మిగిలితే చూద్దాం..రాష్ట్రంలో ఏ ఎన్నిక వచ్చినా "మా సీఎం రేవంత్ రెడ్డి "నాయకత్వంలో కాంగ్రెస్ దే విజయమని,అసెంబ్లీలో గెలిచాం.పార్లమెంటులో బీఆర్ఎస్ ను జీరో చేశాం..కంటోన్మెంట్ లో మూడో స్థానానికి నెట్టాం.. జూబ్లీహిల్స్ లో 25 వేల మెజార్టీతో గెలిచాం.. సర్పంచ్ ఎన్నికల్లో చిత్తు చేశాం..ఇప్పటికే నిరూపించాం.. భవిష్యత్తులో ఎప్పుడైనా సవాల్ చేసి విజయం సాధిస్తామని ప్రభుత్వ విప్పు, ఆలేరు ఎమ్మెల్యే, యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి అధ్యక్షుడు బీర్ల ఐలయ్య అన్నారు.

# షాహి ఎక్స్పోర్ట్స్ మహిళ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి : నెల్లికంటి సత్యం CPI ఎమ్మెల్సీ

## కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి వెంటనే స్పందించాలని డిమాండ్ చేసిన సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



నాచారం (వాయిస్ టుడే):మల్లాపూర్ మణిక్‌చంద్ రోడ్‌లోని షాహి ఎక్స్‌పోర్ట్ కంపెనీలో కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లతో విధులు బహిష్కరించి , సమ్మె చేపట్టి ఆందోళన నేటికీ 12వ రోజు చేరింది. ఈ సమ్మెకు టి. సత్యప్రసాద్ సిపిఐ ఉప్పల్ మండల కార్యదర్శి అధ్యక్ష వహించగా సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం షాహి ఎక్స్పోర్ట్స్ మహిళ కార్మికులు చేస్తున్నటువంటి 12వ రోజు సమ్మెకు మద్దతు తెలియజేశారు.. యాజమాన్యం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఆర్థిక పోరాటాన్ని ప్రారంభించిన కార్మిక వర్గానికి నెల్లికంటి సత్యం(%మీాజ%) విప్లవ జేజేలు తెలియజేశారు.

ప్రభుత్వం నిర్ణయించిన జీవో ప్రకారం వేతనాలు చెల్లించకుండా, కార్మికులపై అధిక పనిభారం మోపడం, హక్కుల కోసం ప్రశ్నించిన కార్మికులను ఉద్యోగాల నుండి తొలగిస్తామని బెదిరించడం, కార్మికుల శ్రమదోపిడీ ద్వారా అధిక లాభాలు సంపాదించడం వంటి చర్యలు షాహి ఎక్స్‌పోర్ట్ యాజమాన్యం అమలు చేస్తున్న తీవ్ర అన్యాయం అని నాయకులు అన్నారు. ఈ నేపథ్యంలో కార్మికశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తో చర్చించి షాహి స్పోర్ట్స్ మహిళా కార్మికులు సమస్యలు పరిష్కారం అయ్యేవిధంగా చేస్తానని చెప్పారు, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని వాస్తవాలను పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని నెల్లికంటి సత్యం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

షాహి ఎక్స్‌పోర్ట్ కార్మికులు పెరిగిన జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రతి నెల వేతనాలు నిర్ణీత సమయానికి ఇవ్వాలని, ఇప్పటివరకు పరిష్కరించని కార్మిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ పోరాటానికి ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, కార్మిక పక్షపాత శక్తులు, రాజకీయాలకు అతీతంగా అన్ని కార్మిక సంఘాల నాయకులు మద్దతు తెలుపాలని పోరాడుతున్న మహిళ కార్మికులు పిలుపునిచ్చారు. సమస్యలు పరిష్కారమయ్యేంతవరకు కార్మికులు ఐక్యంగా పోరాటాన్ని మరింత బలోపేతం చేస్తానని, మహిళా కార్మికుల జీతాలు పెరిగేంతవరకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని సత్యం %మీాజ% పేర్కొన్నారు.

ఈ సమ్మెలో సంఘీభావంగా సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి .ఎస్ .బోస్ , సిపిఐ జాతీయ సమితి సభ్యురాలు ప్రేమ పావని, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జి దామోదర్ రెడ్డి, సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు రచ్చ కిషన్, ధర్మేంద్ర, శంకర్. సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు లక్ష్మీనారాయణ, నారా నరసింహ, యాదగిరి, లక్ష్మి, ఏఐవైఎఫ్ ఉప్పల్ నియోజకవర్గం అధ్యక్షులు గిరిబాబు, నాయకులు పవన్ పాల్గొని కార్మికుల పోరాటానికి పూర్తి మద్దతు ప్రకటించారు.



## ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్లు కేటాయించాలి

### – హుజురాబాద్ బిసి జేఏసీ డిమాండ్

హుజురాబాద్ డిసెంబర్ 19 (వాయిస్ టుడే): హుజురాబాద్ పట్టణంలోని సైదాపూర్ రోడ్డులో గల స్థానిక ఈటెల కాంప్లెక్స్ లో హుజురాబాద్ బీసీ జేఏసీ అధ్యక్షుడు సందేల వెంకన్న ఆధ్వర్యంలో స్థానిక ఎన్నికలలో బీసీల రిజర్వేషన్ల గురించి సమావేశము నిర్వహించారు. ఈ సమావేశంలో బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు చందుపట్ల జనార్దన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సర్పంచ్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారము పార్లమెంటులో బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదింప చేసుకొని 9వ షెడ్యూల్ లో పొందుపరచి బీసీ బిల్లును అమలు చేసిన తర్వాతనే ఎంపీటీసీ, జెడ్పిటిసి మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన బీసీలు తమ జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థలలో చట్టసభలలో రిజర్వేషన్లు పొందవలసిన అవసరాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలని పేర్కొన్నారు. బీసీలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ అమలు చేసే వరకు రాష్ట్ర శాఖ ఆదేశానుసారము తాము తమ పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ సమావేశంలో బీసీ జేఏసీ ప్రధాన కార్యదర్శి చిలుక మారి శ్రీనివాస్, ఇప్పకాయల సాగర్, ఆలేటి రవీందర్, సబ్బని రాజేందర్, ఆకుల సదానందం, ఉప్పు శ్రీనివాస్, దాసరి మల్లేశం, పరాంకుశం సనత్ కుమార్, మాము నూరి ప్రవీణ్ ,కొండపర్తి సాయి, ఏ సదానందం, గరవేణ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ పరిధిలో సమస్యలపై గళమెత్తుతున్న బీజేపీ అభ్యర్థి సుధాకర్ పటేల్



కరీంనగర్,డిసెంబర్ 19(వాయిస్ టుడే): కరీంనగర్ కార్పొరేషన్ 24 వ డివిజన్ పరిధిలోని కాలనీల సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల పక్షాన పోరాడుతున్న బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థి ఉగిలే సుధాకర్ పటేల్.నిత్యం 24 వ డివిజన్ ప్రజల్లోనే ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ సాధ్యమైనంత పరిష్కరింపజేస్తూ ప్రజలతో మమేకమవుతున్నారు.డివిజన్ పరిధిలో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తున్నారు.

## సర్పంచ్‌లుగా గెలిచిన బి జె పి అభ్యర్థులకు సన్మానం

### – జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు...



హుజురాబాద్ డిసెంబర్ 19 (వాయిస్ టుడే): హుజురాబాద్ నియోజకవర్గంలో గెలిచిన సర్పంచులను శుక్రవారం రోజున బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి , పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు లు అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం ఇస్తున్న నిధులతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని ప్రజలంతా బలంగా విశ్వసించడంతోనే మొదటి, రెండో, మూడో విడత ఎన్నికల ఫలితాల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థులు ఘన విజయం సాధించారన్నారు. మోడీ ప్రభుత్వం పల్లెల అభివృద్ధికి కట్టుబడి ఉందని, ఆ దిశగానే 2014 లో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఇన్నేళ్లుగా గ్రామాల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. గత పది సంవత్సరాలుగా మోడీ ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలతోనే గ్రామాల ముఖచిత్రం మారిందని తెలిపారు. గత బిఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని నిర్లక్ష్యం చేశాయన్నారు. నాటి కెసిఆర్ సర్కార్ సర్పంచుల జీవితాలతో చెలగాటమాడిందని, ఎంతోమంది సర్పంచులు ఆత్మహత్యలు చేసుకునే దయనీయ పరిస్థితి బిఆర్ఎస్ పాలనలో నే వచ్చిందన్నారు. సర్పంచులను ఆదుకుంటామని, గ్రామాలను అభివృద్ధి చేస్తామని ఊదరగొట్టి, మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లుగా గ్రామాల కోసం చేసిందేమీలేదన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా పంచాయతీలను నిర్వీర్యం చేసిన ఘనత కాంగ్రెస్ సర్కార్ కి దక్కుతుందన్నారు. గ్రామాల అభివృద్ధి ,పంచాయతీ వ్యవస్థను చక్కదిద్దే ఆలోచన కాంగ్రెస్ కి లేదన్నారు. గ్రామాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమవుతుందని, ఆ దిశగా బిజెపి సర్పంచ్ లు గెలుపొందిన గ్రామాలను మరింత అభివృద్ధి చేయాలనే సంకల్పంతో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సర్పంచులు రాగం శ్రీనివాస్, వలిగే కళ్యాణి, ఉప్పు మహేష్, దాట్ల వీరస్వామి, బైరెడ్డి వెంకటరమణారెడ్డి, ముషం సంగీత , మంతెన సుమలత, ఉప సర్పంచ్లు దొంతర వీణ రమేష్ యాదవ్, లింగమూర్తి, చెట్ల అనిత, పూరీల కుమార్ మరియు బిజెపి వార్డు మెంబర్లు బిజెపి నాయకులు పుప్పాల రఘు, చిన్న మాధవి నరసింహారాజు, ఆకుల రాజేందర్, వినుకొండ నాగేశ్వర్ రెడ్డి, గుర్రాల వెంకటరెడ్డి, గుజ్జ శ్రీనివాస్, సంపెల్లి సంపత్ రావు, కొలకాని రాజు, బచ్చు శివన్న, కైలాస కోటి గణేష్, సిరియాల విజయ్, గాండ్ల శ్రీనివాస్, పుల్లూరు ఈశ్వర్, కొల్లూరి రాకేష్, కనబోయిన సమ్మయ్య, ఐలయ్య, రాజ్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రబీ సీజన్‌లోనూ రైతన్నకు తప్పని యూరియా తిప్పలు



చిగురు మామిడి, డిసెంబర్ 19 (వాయిస్ టుడే): చిగురుమామిడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ముందు శుక్రవారం ఉదయం యూరియా కోసం రైతులు బారులు తీరిన పరిస్థితి నెలకొంది. అటు ఖరీఫ్ లోనూ ఇటు రబీ సీజన్లోనూ యూరియా కోసం వెతలు తప్పడం లేదంటూ పలువురు రైతులు వాపోతున్నారు. రబీ సీజన్ ప్రారంభమై పొలాలు పచ్చగా కళకళలాడుతున్న వేళ రైతన్నను యూరియా సమస్య వెంటాడుతోంది. ప్రతి ఏటా ఖరీఫ్‌కే పరిమితమయ్యే యూరియా కొరత ఈసారి రబీ సీజన్‌లోనూ తీవ్రంగా కనిపిస్తోంది. సరైన సమయంలో ఎరువులు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

పంటల పెరుగుదల కీలక దశలో ఉండగా యూరియా లభ్యత లేకపోవడం రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. సహకార సంఘాలు, మార్కెటింగ్ యార్డులు, ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా కోసం రైతులు గంటల తరబడి క్యూలలో నిలబడాల్సిన పరిస్థితి నెలకొంది. కొన్నిచోట్ల స్టాక్ అయిపోయిందని చెప్పగా, మరికొన్ని చోట్ల పరిమితంగా మాత్రమే సరఫరా చేస్తున్నారు. యూరియా కొరతను అవకాశంగా మలుచుకుంటున్న కొందరు అక్రమ వ్యాపారులు అధిక ధరలకు అమ్ముతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకు కాకుండా బ్లాక్‌లో విక్రయాలు జరగడం రైతన్నపై అదనపు భారం మోపుతోంది. అధికారుల పర్యవేక్షణ లోపించడంతో ఈ అక్రమాలకు అడ్డుకట్ట పడటం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

ఇక వ్యవసాయ అధికారులు మాత్రం జిల్లాలకు అవసరమైన యూరియా నిల్వలు ఉన్నాయని, దశలవారీగా సరఫరా జరుగుతోందని చెబుతున్నారు. అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉందని రైతులు అంటున్నారు. డిమాండ్‌కు తగినట్లుగా సరఫరా లేకపోవడమే అసలు సమస్యగా పేర్కొంటున్నారు. పంట పెట్టుబడులు పెరిగి, ప్రకృతి అనిశ్చితులతో ఇప్పటికే నష్టాల్లో ఉన్న రైతన్నకు యూరియా కొరత మరింత కష్టాలను తెచ్చిపెడుతోంది. ప్రభుత్వం తక్షణమే స్పందించి సరిపడా యూరియా అందుబాటులోకి తేవాలని, అక్రమ విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. రబీ సీజన్‌లోనూ యూరియా తిప్పలు తప్పకపోవడం వ్యవసాయ రంగంలో ఉన్న వ్యవస్థాపక లోపాలకు అద్దం పడుతోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా సమన్వయంతో చర్యలు తీసుకోకపోతే రాబోయే రోజుల్లో పంట దిగుబడులపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.



## శాంతి మార్గాన్ని అనుసరించాలి

తొర్రూరు, డిసెంబర్ 19 వాయిస్ టుడే : క్రీస్తు త్యాగాలను స్మరించుకుంటూ శాంతిమార్గాన్ని అనుసరిద్దామని తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు తెలిపారు. డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం ప్రీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డిప్యూటీ డిఎంహెచ్వో సుధీర్ రెడ్డి తో కలిసి డాక్టర్ సుగుణాకర్ రాజు కేక్ కట్ చేసి ఆరోగ్య సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ సుగుణాకర్ రాజు మాట్లాడుతూ....యుగకర్త ఏసుక్రీస్తు జన్మదినం ప్రపంచానికి పండుగరోజు అని వివరించారు. ప్రేమ మార్గంలో ఎవరి మనసునైనా జయించవచ్చునని తన జీవితం ద్వారా ఏసుక్రీస్తు నిరూపించారని చెప్పారు. సర్వ మానవాళికి మేలు కలగాలని ఏసుప్రభువును ప్రార్థిద్దామని పేర్కొన్నారు. పేదల పట్ల దయ, ధర్మాన్ని నమ్మిన వారికి దేవుడు ఎల్లప్పుడూ అండగా ఉంటాడన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి బి. నందనా దేవి, వైద్యులు డాక్టర్ మీరాజ్, డాక్టర్ గిరి ప్రసాద్, డాక్టర్ సుమన్, డాక్టర్ కళ్యాణ్, డాక్టర్ శంకర్, డాక్టర్ అనిల్, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ మానస, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.




## వినాయక ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణి

తొర్రూరు, డిసెంబర్ 19 వాయిస్ టుడే : లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ వినాయక ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో అధ్యక్షులు తల్లాడి హీరాదర్ అధ్యక్షతన లయన్స్ సభ్యులైన పారుపల్లి శ్రావణ్ కుమార్ మరియు మార్గం హరిప్రసాద్ జన్మదినోత్సవం సందర్భంగా స్థానిక వందేమాతరం ఫౌండేషన్ లోని విద్యార్థిని విద్యార్థులకు దుప్పట్లు మరియు లయన్ రమణారెడ్డి సహకారంతో నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. పుట్టినరోజు సందర్భంగా ఫౌండేషన్ లోని పిల్లలకు ఇలా సేవ చేసే భాగ్యం కలిగినందుకు చాలా సంతోషంగా ఉంది అని మార్గం హరి ప్రసాద్ మరియు శ్రావణ్ కుమార్ లు అన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ వినాయక ఫ్రెండ్స్ చార్టెడ్ ప్రెసిడెంట్ కందగట్ల సోమశేఖర్ పూర్వ అధ్యక్షులు పద్మం యాదగిరి ఉపాధ్యక్షులు బుదారపు శ్రీనివాస్ కోశాధికారి బిజ్జాల సోమయ్య మరియు లయన్స్ సభ్యులు ఆడెపు స్వామి, శ్రీనివాసా చారి, బైరి సతీష్, వెంకట మల్లయ్య ఫౌండేషన్ ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్ మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆలిండియా బిసి ప్రజావెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షునిగా పాలిశెట్టి శ్రీనివాసరావు



తొర్రూరు, డిసెంబర్ 19 వాయిస్ టుడే : ఆలిండియా బిసి ప్రజా వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షునిగా తొర్రూరు కు చెందిన పాలిశెట్టి శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈ మేరకు సంఘ జాతీయ అధ్యక్షుడు గూడూరి వెంకటేశ్వరరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన గతంలో రాష్ట్ర హ్యూమన్ రైట్స్ ఫర్ సోషల్ సర్వీస్ జిల్లా అధ్యక్షునిగా పనిచేశారు. ఆటో యూనియన్, సాంస్కృతిక విభాగాల్లో బాధ్యతలు నిర్వర్తించారు. గత కొంతకాలంగా బీసీలకు దక్కాల్సిన హక్కులు, రిజర్వేషన్లపై జరుగుతున్న పోరాటాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. బీసీ సమాజాన్ని చైతన్య పరిచేందుకు ఉత్సాహంగా పనిచేస్తున్న శ్రీనివాసరావును గుర్తించిన బీసీ ప్రజా వెల్ఫేర్ అసోసియేషన్ ఆయనకు రాష్ట్ర నిర్మాణ బాధ్యతలను అప్పగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ.... ఈ పదవి బీసీ సమాజ సంక్షేమం కోసం అంకితం చేస్తున్నానని, బీసీల సమస్యలపై చిత్తశుద్ధితో కృషి చేస్తానని తెలిపారు. పదవి రావడానికి కృషి చేసిన జాతీయ, రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



## విద్యా నైతిక విలువలతో.. జ్ఞానం సమాజ శ్రేయస్సుకు ఉండాలి

### ఘనంగా మాంట్ ఫోర్ట్ వార్షికోత్సవం..

### పాల్గొన్న నిట్ కళాశాల డైరక్టర్ సుబుధి

కాజీపేట, వాయిస్ టుడే: విద్యా నైతిక విలువలతో ఉండాలని.. జ్ఞానం సమాజ శ్రేయస్సుకు ఉపయోగకరంగా ఉండాలని నిట్ డైరెక్టర్ డాక్టర్ బిద్యాధర్ సుబుది విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. శుక్రవారం కాజీపేట ఫాతిమానగర్ లోని మాంట్ ఫోర్ట్ సిబియస్ఇ పాఠశాల12వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిట్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుది పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం నిట్ డైరక్టర్ సుబుధి మాట్లాడుతూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన నృత్య ప్రదర్శనలు,పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బ్రదర్ గోపు విన్సెంట్ రెడ్డి,వైస్ ప్రిన్సిపల్ బ్రదర్ లూర్థ్ రాజ్,ఉపాధ్యాయులు,పాఠశాల విద్యార్థి సంఘ నాయకుడు బిఎస్పిల్ రేయనుద్దీన్ తల్లిదండ్రులు రఫీద్దిన్,వసీమ్,విద్యార్థి సంఘ నాయకురాలు వుడుముల లహరి బిఎస్పిల్ తల్లిదండ్రులు మల్ల కొండారెడ్డి,స్వాతి,విద్యార్థుల తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.





## గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం

**మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**

తిమ్మాపూర్,డిసెంబర్ 19(వాయిస్ టుడే):గ్రామాల అభివృద్ధిలో సర్పంచులదే కీలక పాత్ర అని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లోశంకరపట్నం మండలం రాజాపూర్ గ్రామ సర్పంచ్ (స్వతంత్ర) కొంకటి రవి, వార్డు సభ్యులు గాజుల మహేందర్, కుక్కల రాజమ్మ, రెడ్డి భారతి,మాతంగి వేణు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సమక్షంలో కాంగ్రెస్ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి విషయంలో సర్పంచులు భేషజాలకు పోకుండా వార్డు సభ్యులను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు.అందరిభాగస్వామ్యంతో ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందని ఆయన పేర్కొన్నారు.పార్టీలో చేరికల ద్వారా వారంతా కాంగ్రెస్ కుటుంబంలో సభ్యులు కావడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు.ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి పాటుపడాలన్నారు.నూతన సర్పంచులు గ్రామాభివృద్ధి,మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించడమే కాకుండా సంక్షేమ పథకాల అమలులో ముందుండాలన్నారు.ఈకార్యక్రమంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు,మాజీ జట్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్,పార్టీ నాయకులు కుర్ర ఓదెలు,గుడిపాటి శ్రీనివాస్ రెడ్డి,గట్టు తిరుపతి,బండారు తిరుపతి,గొట్టె మధు,మధుకర్,గాజుల మహేశ్, రాయిని రమేశ్,జనగాం రాజయ్య పాల్గొన్నారు.

## కిసాన్ నగర్‌లో కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయండి

**వేలాడుతున్న విద్యుత్ తీగలను సరి చేయండి.**

**కరీంనగర్ టౌన్ ఏడిఈ పంజాల శ్రీనివాస్ గౌడ్‌కి కాంగ్రెస్ నేత అనంతుల రమేష్ వినతి**



కరీంనగర్, డిసెంబర్ 19(వాయిస్ టుడే):కార్పొరేషన్ పరిధిలోని కిసాన్ నగర్ రోడ్ నెంబర్ 5 డి లో పలు విద్యుత్ స్తంభాలు శిథిలావస్థలో మారి ప్రమాదకరంగా ఉన్నాయని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వీటి స్థానంలో కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ నేత అనంతుల రమేష్ కరీంనగర్ నగర ఏడీఈకి వినతి పత్రం అందజేశారు. రోడ్ల నిర్మాణం వల్ల విద్యుత్ స్తంభాలు కిందికి వంగిపోయాయని తీగలు ప్రమాదకర స్థితిలో వేలాడుతున్నాయని అనంతుల రమేష్ వివరించారు.చేతులకు అందే స్థితిలో విద్యుత్తి గల ప్రమాదకరంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ స్తంభాలు శిథిలావస్థలో మారాయని రోడ్డుపై పడే అవకాశం ఉందని వాటి స్థానంలో 10 వరకు కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని కోరారు.దీంతో ఏడీఈ పంజాల శ్రీనివాస్ గౌడ్ స్పందించి విద్యుత్ స్తంభాలకు సంబంధించిన ఎస్టిమేషన్ తయారుచేసి కొత్త స్తంభాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.విద్యుత్ సమస్యపై సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చినందుకు ఏ డిఈ శ్రీనివాస్ గౌడ్ కు అనంతల రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.



## పంచాయతీ ఎన్నికల్లో కరీంనగర్‌కు ముందువరుస స్థానం

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికు టీఎన్జీవో,టీజీఓ సంఘాల కృతజ్ఞతలు**

కరీంనగర్,డిసెంబర్(వాయిస్ టుడే):జిల్లాలో ఇటీవల మూడు దశల్లో నిర్వహించిన పంచాయతీ ఎన్నికల ప్రక్రియను ఎవరికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ప్రశాంత వాతావరణంలో, అత్యంత సమర్థవంతంగా విజయవంతంగా పూర్తిచేసినందుకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి టీఎన్జీఓమరియు టీజీవో సంఘంల తరఫున పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని ఇతర జిల్లాల కంటే ముందుగానే ఎన్నికల ప్రక్రియను పూర్తిచేసి కరీంనగర్ జిల్లాను ముందువరుసలో నిలిపినందుకు జిల్లా యంత్రాంగం చూపిన సమన్వయం ప్రశంసనీయమని టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు, ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి మరియు టీజీవోల జిల్లా అధ్యక్షులు, జేఏసీ కన్వీనర్ మడిపెల్లి కాళీ చరణ్ గౌడ్ పేర్కొన్నారు. ప్రజలకు గానీ,ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు గానీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దిగ్విజయంగా ఎన్నికలనునిర్వహించినందుకు జిల్లా కలెక్టర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన ఎన్నికల అధికారులు,పోలింగ్ సిబ్బంది,భద్రతా సిబ్బందిని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అభినందించారు.ఈ కార్యక్రమంలో సంగం లక్ష్మణరావు,అరవింద్ రెడ్డి, గడ్డం సుధాకర్,ముప్పిడి కిరణ్ కుమార్,ఒంటెల రవీందర్ రెడ్డి రాగి శ్రీనివాస్,సర్దార్ అరవింద్ సింగ్,అభినవ రెడ్డి,మహేందర్ రెడ్డి,నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు కోటా రామస్వామి,శంకర్ శ్రీనివాస్ తదితర ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# బీహార్ సీఎం నితీష్ కుమార్‌పై చర్యలు తీసుకోవాలి

**నితీష్ కుమార్ పై కేంద్రం చర్యలు తీసుకొని సీఎం పదవి నుండి భర్తరఫ్ చేయాలని రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా డిమాండ్.**



కరీంనగర్, డిసెంబర్ 19(వాయిస్ టుడే):బీహార్ రాష్ట్రం పాట్నా పట్టణంలో బీహార్ ప్రభుత్వం 1283 మంది ఆయుష్ అయిర్వేద హెూమియోపతి యునాని నూతన డాక్టర్లకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించగా డాక్టరేట్ నియామక పత్రం అందుకోవడానికి హాజరైన ఒక ముస్లిం మహిళ డాక్టర్ నుశ్రత్ పర్వీన్ మొఖంపై ఉన్న హిజాబ్ ని తొలగించాలని సీఎం నితీష్ కుమార్ సూచిస్తూ స్వయంగా నితీష్ కుమార్ చేతితో బలవంతంగా మహిళా డాక్టర్ హిజాబ్ తొలగించే ప్రయత్నం చేశారని, రాజ్యాంగానికి వ్యతిరేకంగా వ్యవహరించి మహిళ మనోభావాలను దెబ్బతిస్తూ సమాజంలో ఉన్న ముస్లిం మహిళలను అవమానపరచారని, సీఎం నితీష్ కుమార్ పై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ మైనారిటీ జిల్లా అధ్యక్షుడు మెహమ్మద్ వాజిద్ పార్టీ నాయకులతో కలిసి కరీంనగర్ టౌన్ ఏసీపీ కి ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమానికి హాజరైన టీఆర్పీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా మాట్లాడుతూ రాష్ట్రముఖ్యమంత్రి హెూదాలో ఉండి మహిళ పట్ల సమావేశంలో ఉన్న తోటి వ్యక్తుల ముందు అవమానకరంగా,అసభ్యంగా ప్రవర్తించడం ముఖ్యమంత్రి సిగ్గుచేటని అన్నారు.మహిళల గౌరవం అనేది ఏ పార్టీకో,మతానికో చెందినది కాదని,ఆ గౌరవాన్ని కాపాడలేని సమాజం,చట్టాలు, ప్రభుత్వాలు వున్నా శూన్యమేనని మండిపడ్డారు.ఒక ఉన్నత చదువు చదువుకొని వైద్య రంగంలో సేవచేయాలని వచ్చిన ముస్లిం డాక్టర్ నుశ్రత్ పర్వీన్ అనే మహిళ మోనోభావాలను దెబ్బతీసి,తమ పరువుకు భంగం కలిగించేలా,యావత్ దేశ ముస్లిం మైనారిటీల మత పరమైన ఆచారాలను హేళన చేస్తూ అనగదొక్కే విధంగా ప్రవర్తించిన బీహార్ రాష్ట్ర ముఖ్యమంత్రి నితీష్ కుమార్ పై కరీంనగర్ పోలీసులు కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి షేక్ చాంద్ పాషా,మైనారిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకుష్,జిల్లా మహిళా అధ్యక్షులు విజయలక్ష్మి, జిల్లా మహిళా కార్యదర్శి ఇశ్రత్ శావాళి,టౌన్ మహిళ అధ్యక్షులు జింక లావణ్య,టౌన్ అధ్యక్షులు ఆర్షత్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ మహబూబ్ అలీ,నాయకులు షేక్ జిలాని,హాఫిజ్ ఫాహాద్,అక్బర్, అహ్మద్ ఖాన్,ఆఫ్రోజ్ పాల్గొన్నారు.

## ఫిట్స్ వ్యాధితో సింగరేణి ఉద్యోగి ఎల్పుల రాజు మృతి



రామకృష్ణాపూర్, డిసెంబర్ 19 (వాయిస్ టుడే): పట్టణంలోని 13వ వార్డు,రామ్‌నగర్ చెందిన ఎల్పుల రాజు (47) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. ఆయన ఆర్కే.పి సివిల్ డిపార్ట్‌మెంట్‌లో జనరల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నాడు. గత కొంతకాలంగా ఫిట్స్ వ్యాధితో బాధపడుతున్న రాజుకు శుక్రవారం ఉదయం అకస్మాత్తుగా ఫిట్స్ రావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన స్థానిక సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతునికి తల్లి, తమ్ముడు ఉన్నారు.

## మత్స్యకారులకు ప్రమాద బీమా అందజేత

**5 లక్షల చొప్పున ధృవీకరణ పత్రాలు పంపిణీ చేసిన బీఇంచార్జి కలెక్టర్**



రాజన్న సిరిసిల్ల జిల్లాబీ డిసెంబర్ 19: ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం క్రింద గ్రూప్ ప్రమాద బీమా పత్రాల ను పలువురి కి ధృవీకరణ పత్రాలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం అందజేశారు. కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామానికి చెందిన కూన తిరుపతి ప్రమాదవశాత్తు మృతి చెందగా అతడి భార్య కూన లావణ్యకు, అలాగే గంభీరావుపేట మండలం సముద్ర లింగాపూర్ గ్రామానికి చెందిన కుంట రమేష్ ప్రమాదవశాత్తు మృతి చెందగా అతడి తల్లి కుంట మల్లవ్వ బ్యాంక్ ఖాతాల్లో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం క్రింద గ్రూప్ ప్రమాద బీమా కింద రూ. ఐదు లక్షల చొప్పున ఇద్దరికి జమ అయ్యాయి. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం క్రింద గ్రూప్ ప్రమాద బీమా పలువురికి ధృవీకరణ పత్రాలను ఇంచార్జి కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, మత్స్యకారుల సహకార సంఘం అధ్యక్షులు మామిండ్ల అంజయ్య, చింతకింది పోచయ్య, కార్యదర్శి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ డిసెంబర్ 19: రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.రజిత ఆధ్వర్యంలో కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా నిర్వహించే కుష్టి వ్యాధిగ్రస్తుల గుర్తింపు ఉద్యమం 18 డిసెంబర్ 31 డిసెంబర్ 2025 వరకు ఇంటింటి సర్వే ద్వారా ఆశలు, ఏఎన్ఎంలు స్పర్శ లేని రాగి రంగు గల మచ్చలను గుర్తించే సర్వేలో భాగంగా స్టేట్ అబ్జర్వర్ డాక్టర్ సుజాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం విలాసాగర్ లో ఆకస్మిక ఇంటింటి సర్వేను పరిశీలించారు. ఆశాలు సర్వే పకడ్బందీ గా నిర్వహించాలని, ఏఎన్ఎమ్ లు సూపర్వైజర్లు, వైద్యాధికారులు కూడా సర్వే ను పరిశీలించి రిపోర్టును జిల్లా వైద్యాధికారి కార్యాలయానికి పంపించవలసింది గా సూచించారు. సర్వేను పకడ్బందీగా నిర్వహించి కుస్టు రహిత గ్రామాన్ని జిల్లాను చేయాలని, ఆశాలు సర్వేలో వచ్చిన అనుమానిత కేసులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్యాధికారి చేత పరీక్షలు జరిపి ఉచితంగా ఎండీటి మందులు పంపిణీ చేయాలని డాక్టర్ సుజాత తెలంగాణ కుష్టు వ్యాధి నిర్మూలన అధికారి హైదరాబాద్ సూచించారు. ఈ ప్రోగ్రాంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అనిత, డిపిఎమ్ఓ సిఎచ్ శ్రీనివాస్, ఈ దేవుసింగ్, ఎచ్ఈఓ బి మోహన్ పాల్గొన్నారు.

## 5 లక్షల 50 వేల విలువ గల 3 ఎల్వోసి లు మంజూరు చేపించినబీ ప్రభుత్వ విప్

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ డిసెంబర్ 19: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని పలువురు కి అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి తెలియ జేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు. :ఎల్ఓసి లబ్ధిదారులు వీరేబీరాజన్న సిరిసిల్ల జిల్లా కు చెందిన పుట్ట దేవయ్య కు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం రూ.2 లక్షల 50 వేలు,జగిత్యాల జిల్లా కథాలపూర్ మండలం పెగ్గర్ల గ్రామానికి చెందిన కొండెట్టి సత్తమ్మ కు 1 లక్షల 50 వేలు,బొమ్మేన గ్రామానికి చెందిన గొల్లపల్లి నవీన్ కు 1 లక్ష 50 వేలు రూపాయలు మంజూరి చేయించారు. కాగ అత్యవసర చికిత్స నిమిత్తం డబ్బులు మంజూరు చేపించినందుకు బాధిత కుటుంబ సభ్యులు ప్రభుత్వ విప్ కు ధన్యవాదాలు తెలుపుతున్నారు.





# గెలుపు-ఓటములు సహజం

**ప్రజాక్షేత్రంలో నిలబడి ప్రజలకోసం పనిచేయాలి**

**సిపిఐ శ్రేణులకు చాడ వెంకటరెడ్డి పిలుపు**

చిగురుమామిడి, డిసెంబర్ 19 (వాయిస్ టుడే): ఎన్నికల్లో గెలుపు, ఓటములు సహజమేనని, ఓటమితో కృంగిపోకుండా ప్రజాక్షేత్రంలో నిలబడి ప్రజల కోసం నిరంతరం పోరాటం చేయాలని సిపిఐ శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే, సిపిఐ సీనియర్ నాయకులు చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. సిపిఐ చిగురుమామిడి మండల ముఖ్య కార్యకర్తల సమావేశం ముల్కనూర్ ఉప సర్పంచ్ పైడిపల్లి వెంకటేష్ అధ్యక్షతన మండల కేంద్రంలోని ముస్కు రాజిరెడ్డి స్మారక భవన్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూఇటీవల మూడు విడతల్లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలు పార్టీకి కొంత నిరాశ కలిగించిన మాట వాస్తవమేనని, అయితే సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేసి ఓడిపోయినంత మాత్రాన పార్టీ శ్రేణులు ఏమాత్రం నిరుత్సాహపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

కమ్యూనిస్టు పార్టీకి అధికారమే పరమావధి కాదని, ప్రజల సంక్షేమమే లక్ష్యమని తెలిపారు. గెలిచినప్పుడు గ్రామాల అభివృద్ధికి అంకితభావంతో పనిచేయడం, ఓడినప్పుడు ప్రజల మధ్యే ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం మరింత పట్టుదలతో పని చేయడమే కమ్యూనిస్టు భావజాలమని పేర్కొన్నారు. ఓటమిని గెలుపుకు నాందిగా భావించి ప్రజల నమ్మకాన్ని తిరిగి సాధిస్తే ప్రజలు ఎప్పటికైనా ఆదరిస్తారన్నారు. మండలంలో పార్టీ మద్దతుతో గెలిచిన ఉప సర్పంచులు, వార్డు సభ్యులు ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా గెలిచిన ఉప సర్పంచులు, వార్డు సభ్యులను చాడ వెంకటరెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించారు. రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, ఇందుకు పార్టీ శ్రేణులు కంకణబద్ధులు కావాలని పిలుపునిచ్చారు.

సిపిఐ వందేళ్ల ఉత్సవాల సందర్భంగా జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రజల మధ్యకు పార్టీని తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూకమ్యూనిస్టు పార్టీకి కంచుకోటగా పేరొందిన చిగురుమామిడి మండలంలో ఒక్క సర్పంచ్ స్థానం కూడా దక్కించుకోలేకపోవడం బాధాకరమేనని, అయితే పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్టపరచుకుంటూ ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలు నిర్వహిస్తే పార్టీ వాయిస్ ప్రజల్లోకి మరింత బలంగా వెళుతుందని అన్నారు. ఓటమితో నిరాశ చెందకుండా రానున్న ఎన్నికల్లో విజయం సాధించే దిశగా యావత్ పార్టీ కార్యకర్తలు ఒక్కతాటిపై నిలబడి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె స్వామి, నియోజకవర్గ కన్వీనర్ జాగీరు సత్యనారాయణ, మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్, గూడెం లక్ష్మి, జిల్లా కౌన్సిల్ సభ్యులు అందె చిన్న స్వామి, చాడ శ్రీధర్ రెడ్డి, బోయిని పటేల్, బూడిద సదాశివ, తేరాల సత్యనారాయణ, ముల్కనూర్ ఉప సర్పంచ్ పైడిపల్లి వెంకటేష్, నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు అందె సంపత్, తిరుపతి, బింగి విజయ%-%స్వామి, బరిగెల చొక్కయ్య, దున్నపోతుల సౌందర్య, కంఠం అనిల్ తో పాటు వివిధ గ్రామాల సిపిఐ కార్యదర్శులు పాల్గొన్నారు.

# "నేనే రాజు.. నేనే మంత్రి" అన్నట్టుగా ప్రధానోపాధ్యాయురాలి వ్యవహారం

## ఎల్‌సీ రెడ్డిపల్లి ఆశ్రమ బాలికల పాఠశాలలో ఘోర నిర్లక్ష్యం

భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 19: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పీనపాక మండలం ఎల్‌సీ రెడ్డిపల్లి గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో చోటుచేసుకున్న ఘటన జిల్లావ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసింది. ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న ఓ గిరిజన విద్యార్థిని గర్భం దాల్చిన సంఘటన వెలుగులోకి రావడంతో పాఠశాల యాజమాన్యం, ముఖ్యంగా ప్రధానోపాధ్యాయురాలి నిర్లక్ష్య వైఖరిపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వీర కుమారి "నేనే రాజు, నేనే మంత్రి" అన్న ధోరణితో వ్యవహరిస్తూ విద్యార్థినీల భద్రత, సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని విద్యార్థినిల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఆశ్రమ పాఠశాలలో ఉండాల్సిన పర్యవేక్షణ, భద్రతా చర్యలు పాటించకపోవడం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### పీఎం శ్రీ నిధుల దుర్వినియోగంపై ఆరోపణలు

ఇదే పాఠశాలలో పీఎం శ్రీ పథకం కింద వచ్చిన నిధులను కూడా ప్రధానోపాధ్యాయురాలు దుర్వినియోగం చేశారన్న ఆరోపణలు తీవ్రంగా ఉన్నాయి. గత రెండు సంవత్సరాల కాలంలో సుమారు రూ.70 లక్షల వరకు నిధులు మాయ చేసినట్టుగా సమాచారం. విద్యార్థులను పర్యటనలకు తీసుకెళ్లినట్లు తప్పుడు లెక్కలు చూపించి భారీగా నిధులను కాజేసినట్టుగా తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

### ఆహార పదార్థాల మెనూలోనూ అక్రమాలు

విద్యార్థులకు ప్రభుత్వం అందించే ఆహార పదార్థాల విషయంలోనూ అక్రమాలు జరిగినట్టు ఆరోపణలు ఉన్నాయి. తక్కువ మంది విద్యార్థులు హాజరైనప్పటికీ ఎక్కువ మంది హాజరైనట్టు చూపించి, మెనూ పేరుతో డబ్బులు కాజేస్తున్నారని, విద్యార్థినీలకు అందాల్సిన నాణ్యమైన ఆహారం అందడం లేదని తల్లిదండ్రులు మండిపడుతున్నారు.

### కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

విద్యార్థినీ గర్భం దాల్చిన ఘటనకు పూర్తి బాధ్యత ప్రధానోపాధ్యాయురాలి నిర్లక్ష్యమేనని తల్లిదండ్రులు స్పష్టం చేస్తున్నారు. విద్యార్థినీల జీవితాలతో చెలగాటమాడిన వీర కుమారిని తక్షణమే ఉద్యోగం నుంచి తొలగించాలని, రిమూవల్ ఫ్రం సర్వీస్ చేసి, క్రిమినల్ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ మొత్తం వ్యవహారంపై ఐటిడిఏ పీవోతో పాటు జిల్లా కలెక్టర్ స్వయంగా విచారణ జరిపి, నిజానిజాలు వెలికి తీసి ప్రధానోపాధ్యాయురాలిపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థినిల తల్లిదండ్రులు, గిరిజన సంఘాలు కోరుతున్నారు.




## ఏరియాలో పెన్షన్ అదాలత్, ట్రైపార్టైంట్ & ప్రయాస్ మీటింగ్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 19: ఏరియాలోని మాజీ ఉద్యోగుల పెన్షన్ సీఎంపిఎఫ్ సమస్యల పరిష్కారం కోసం కొత్తగూడెం ఏరియా ఇంచార్జ్ జిఎం అధ్యక్షతన అధ్యక్షతన సీఎంపిఎఫ్ వారి ఆధ్వర్యంలో ఆర్.సి.ఓ.ఏ క్లబ్, రుద్రంపూర్ నందు పెన్షన్ అదాలత్, ట్రైపార్టైంట్ %డ% ప్రయాస్ మీటింగ్ సమావేశం నిర్వహించారు. ముందుగా కొత్తగూడెం ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ ఎం.వి. నరసింహారావు రీజినల్ కమిషనర్ సీఎంపిఎఫ్ ఏం కనకమ్మ కే. వంశీధర్ ని పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికినారు తదనంతరం కొత్తగూడెం ఏరియాలోని మాజీ ఉద్యోగుల పెన్షన్ సీఎం పిఎఫ్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా కమిషనర్ సీఎంపిఎఫ్ మాట్లాడుతూ పెన్షన్ తీసుకుంటున్న మాజీ ఉద్యోగులు వారి యొక్క బ్యాంక్ అకౌంట్ ను ఫార్మర్ సర్వేయర్ గా మార్చుకొని వారి యొక్క నామిని మాజీ ఉద్యోగి భార్య ఆధార్ కార్డు ను సీఎంపిఎఫ్ ఆఫీస్ లో సమర్పించి మాజీ ఉద్యోగి మరణానంతరం విడో పెన్షన్ కు ఎలాంటి జాప్యం జరగకుండా పెన్షన్ పొందుటకు అవకాశం ఉంటుందని తెలియజేశారు. అలాగే కొత్తగూడెం ఏరియాలో పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు సీఎంపిఎఫ్ క్లెయిమ్ సెటిల్మెంట్ చేసే సంబంధిత సిబ్బందితో ప్రాయాస్ అనే కార్యక్రమం పై మీటింగ్ నిర్వహించి సి-కేర్ పోర్టల్ ద్వారా క్లెయిమ్ సెటిల్మెంట్ కు సంబంధించి వివిధ విషయాలను క్షుణ్ణంగా చర్చించి సీఎంపిఎఫ్ క్లెయిమ్స్ సెటిల్మెంట్ కొరకు సి-కేర్ పోర్టల్ లో సంబంధిత సింగరేణి సిబ్బంది అప్లోడ్ చేస్తున్నప్పుడు ఉత్పన్నమవుతున్న సమస్యలను ఈ కార్యక్రమంలో నివృత్తి చేయడం జరిగింది.

ఈ సందర్భంగా సీఎంపిఎఫ్ కమిషనర్స్ మాట్లాడుతూ ప్రాయాస్ మీటింగ్ రెగ్యులర్ గా సింగరేణి పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు సంబంధిత సీఎంపిఎఫ్ సెటిల్మెంట్ చేసే సిబ్బందితో క్లెయిమ్స్ సెటిల్మెంట్ లను త్వరితగతిన పూర్తిచేయడం కొరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు అలాగే సీఎంపిఎఫ్ క్లెయిమ్ త్వరితగతిన సీ-కేర్ పోర్టల్ ద్వారా జీరో పెండెన్సీ తో సిఎంపీఎఫ్ క్లెయిమ్స్ ను సెటిల్మెంట్ చేస్తున్న కొత్తగూడెం ఏరియా మేనేజ్మెంట్ ను అభినందించారు. సీ-కేర్ పోర్టల్ ద్వారా ఈ యొక్క కార్యక్రమానికి హాజరైన మాజీ ఉద్యోగుల అప్లికేషన్లను తీసుకొని త్వరితగతిన పరిష్కరిస్తామని తెలియజేయడం జరిగింది, ప్రతి నాలుగు నెలలకు ఒకసారి పెన్షన్ అదాలత్ నిర్వహిస్తామని మాజీ ఉద్యోగులు హాజరై తమ సమస్యలు పరిష్కరించుకోవచ్చుని ఈ కార్యక్రమం ద్వారా తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిఎం ఎం.వి. నరసింహారావు తో పాటు సీఎంపిఎఫ్ కమిషనర్స్ కే. వంశీధర్, ఎం.కనకమ్మ, అసిస్టెంట్ కమిషనర్ పి. చిరంజీవి, కొత్తగూడెం ఏరియా ఎఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె. గట్టయ్య, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఎజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, తదితర అధికారులు పాల్గొన్నారు

## అప్రమత్తతో విపత్తుల సమయంలో నష్ట నివారణ

### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు.

### హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్.



రాజన్న సిరిసిల్ల జిల్లాబీ డిసెంబర్ 19: ముందస్తు అప్రమత్త తో విపత్తుల సమయంలో ప్రాణ నష్టాలను నివారించవచ్చునని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు పేర్కొన్నారు. ప్రకృతి విపత్తుల నిర్వహణకు సంబంధించి మాక్ ఎక్సర్సైజ్ కార్యక్రమ నిర్వహణ, వైపరీత్యాల నివారణ నిర్వహణ చర్యలపై సీఎస్ రామకృష్ణ రావు, జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ (నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ) అధికారులతో కలిసి, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ శుక్రవారం సమావేశం నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఈ నెల 22 వ తేదీన విపత్తుల నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్ విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ముందస్తు అప్రమత్తత ద్వారా విపత్కర సమయాల్లో ప్రాణ నష్టాలు నిర్వహించడం తో పాటు, ఆస్తి నష్టాలు తగ్గించవచ్చని వివరించారు. వైపరీత్యాల సమయంలో సమాచార మార్పిడి అత్యంత కీలకమని, అవసరమైన అన్ని సాధనాలు వినియోగించుకోవాలని స్పష్టం చేశారు. వైపరీత్యాల సమయంలో ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పని చేయాలని పేర్కొన్నారు. వర్షపాతం, ప్రాజెక్టుల నీటిమట్టం, నీరు విడుదల, వంతెనలు, రోడ్ల స్థితి వంటి అంశాల రియల్ టైమ్ సమాచారం ప్రజలకు చేరవేయాలని సూచించారు. అత్యవసర సమయాల్లో ప్రజలకు అవసరమగు అన్ని సేవల టోల్ ఫ్రీ నంబర్ల సమాచారం ప్రజలందరికీ తెలిసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణ, వైద్య సేవలు అనేవి వైపరీత్యాల సమయంలో అత్యంత కీలకమని అన్నారు. రాష్ట్రంలోని ఎస్డిఆర్ఎఫ్ బృందాలకు ఎన్డిఆర్ఎఫ్ బృందాలు సహకారం అందిస్తాయని తెలిపారు. అవసరమైతే అత్యవసర సమయాల్లో హెలికాప్టర్ సేవలు వినియోగించుకోవచ్చు అని అన్నారు. పరిశ్రమల్లో ప్రమాదాలు సంభవించకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ అధికారులు విపత్తు నివారణ చర్యలపై పలు అంశాలను కూలంకషంగా చర్చించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఏఎస్పీ చంద్రయ్య, ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, ఆర్ అండ్ బీ, పీఆర్, అగ్నిమాపక, వైద్య ఆరోగ్య శాఖ, నీటి పారుదల శాఖ, మిషన్ భగీరథ, పశు సంవర్ధక శాఖ, జిల్లా పంచాయతీ శాఖ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## జాన్ విల్సన్ 34వ వర్ధంతి కార్యక్రమం

హుస్నాబాద్ : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో 1991 డిసెంబర్ 19 న రామవరంలో నక్సల్స్ అమర్చిన మందు పాతర పేలుడులో అమరులైన పోలీసులకు ఏసిపి సదానందం, పట్టణ ప్రముఖులు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాన్ విల్సన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. 1990 వ దశాబ్దంలో పోలీస్ ఉద్యోగం కత్తి మీద సాము లాంటిదని, ఆ కాలంలో యూనిఫామ్ వేసుకొని బయటికి వెళ్తే తిరిగి వచ్చేదాకా నమ్మకం ఉండేది కాదని ఎసిపి సదానందం అన్నారు. నక్సలిజం విస్తరించిన ఆ సమయంలో 1991 డిసెంబర్ 19 న హుస్నాబాద్ ఎస్సై జాన్ విల్సన్, సిఐ యాదగిరి, సిబ్బంది విధి నిర్వహణలో ఆర్టీసీ బస్సులో వెళుతూ బాంబ్ బ్లాస్ట్ లో అమరులయ్యారన్నారు. కానీ అప్పటినుండి ఇప్పటివరకు హుస్నాబాద్ ప్రాంత ప్రజల హృదయాలలో ఎస్సై జాన్ విల్సన్ పేరు చిరస్థాయిగా నిలిచిపోవడం గొప్ప విషయమని గుర్తు చేశారు. వారి ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని నేడు పోలీసులు ముందుకెళ్లాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.

## పాలిస్టర్ వస్త్రం కూలి పెంచాలని 23న జరిగే ధర్నా ను విజయవంతం చేయండి

### సీఐటీయూ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ పిలుపు

### చంద్రంపేటలో ధర్నా వాల్ పోస్టర్ ఆవిష్కరణ.




రాజన్న సిరిసిల్ల జిల్లాబీ డిసెంబర్ 19: పాలిస్టర్ వస్త్రానికి సంబంధించి పవర్లూమ్ కార్మికులకు , ఆసాములకు, వార్పిన్, వైపని అనుబంధ రంగాల కార్మికులకు కూలి పెంచాలని డిసెంబర్ 23 మంగళవారం రోజున సిరిసిల్ల కొత్త బస్టాండు సినారె కళామందిర్ పక్కనగల పాలిస్టర్ వస్త్ర ఉత్పత్తిదారుల సంఘ భవనం ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని శుక్రవారం రోజు చంద్రంపేట ఏరియాలో కార్మికులతో కలిసి వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ పవర్ లో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ మాట్లాడుతూ.. పాలిస్టర్ వస్త్రానికి సంబంధించి పవర్లూమ్ కార్మికులకు, ఆసాములకు, వార్పిన్, వైపని కార్మికులకు కూలి ఒప్పందం గడువు ముగిసి 20 నెలలు అవుతున్నప్పటికీ యజమానులు కూలి పెంచకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కూలి ఒప్పందం గడువు ముగిసినందున కూలి పెంచాలని పలుమార్లు యజమానులకు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ యజమానులు కూలీ పెంచకపోవడంతో కార్మికులకు సరైన వేతనాలు రాక ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని యజమానులు కూలిపించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత లేబర్ అధికారులకు మరియు చేనేత జౌళి శాఖ అధికారులకు తెలియజేసినప్పటికీ ఇప్పటివరకు వారు కూడా ఇలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. డిసెంబర్ 1వ తేదీన యజమానుల సంఘానికి 15 రోజుల్లోపు కూలి పెంచాలని లేకుంటే సమ్మెకు వెళ్తామని సమ్మె నోటీసు ఇచ్చినప్పటికీ యజమానుల నుండి ఇప్పటివరకు ఎలాంటి స్పందన రానందున కార్మికుల కూలీ పెంచుకోవడంలో భాగంగా డిసెంబర్ 23 మంగళవారం రోజున పాలిస్టర్ వస్త్ర ఉత్పత్తిదారుల సంఘం ముందు ధర్నా కార్యక్రమం చేయాలని నిర్ణయించడం జరిగిందని ఇట్టి ధర్నా కార్యక్రమంలో సిరిసిల్ల పవర్లూమ్ వస్త్ర పరిశ్రమలో పనిచేస్తున్న పవర్లూమ్ కార్మికులు , ఆసాములు , వార్పిన్ , వైపని కార్మికులందరూ డిసెంబర్ 23 వ తేదీ మంగళవారం రోజున ఉదయం 10 గంటల వరకు సిరిసిల్ల కొత్త బస్టాండ్ సినారె కళామందిర్ పక్కన ఉన్న పాలిస్టర్ వస్త్ర ఉత్పత్తి దారుల సంఘ భవనం ముందు జరిగే ధర్నా కార్యక్రమంలో పెద్ద యెత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నక్క దేవదాస్ , సబ్బని చంద్రకాంత్ , ఎక్కల్ దేవి జగదీష్ , చెముటి రాము , రమేష్ , రాజు , ప్రసాద్ , మల్లేశం , పర్శరాములు , లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి సర్పంచులకు, ఉప సర్పంచ్లకు, వార్డు మెంబర్లకు సన్మానం

రాజన్న సిరిసిల్ల జిల్లా, డిసెంబర్ 19: భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యాలయం లో జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిజెపి బల పరిచిన 32(సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాలు ) మంది సర్పంచులు,30 మంది ఉప సర్పంచులు,200 మంది వార్డు మెంబర్ల కు సన్మానం చేశారు. ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిథి బిజెపి సిద్దిపేట జిల్లా మాజీ అధ్యక్షులు, రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జ్ గంగిడి మోహన్ రెడ్డి విచ్చేశారు చేశారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్ మరియు మెరుగు హనుమంత్ గౌడ్ కరీంనగర్ పార్లమెంట్ కో కన్వీనర్ ఆడెపు రవీందర్ జిల్లా ప్రధాన కార్యదర్శులు పొన్నాల తిరుపతి రెడ్డి, సిరికొండ శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు మరియు బండ మల్లేశం బర్కం లక్ష్మి బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి (అంకిరెడ్డి పల్లె గ్రామ సర్పంచ్) జిల్లా మీడియా కన్వీనర్ కాసు గంటి రాజు రావు, జిల్లా కార్యదర్శి కర్ని హరీష ,జిల్లా మహిళా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ ,సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్, వివిధ మండలాల అధ్యక్షులు, జిల్లా,రాష్ట్ర నాయకులు, బిజెపిసీనియర్,నాయకులు,కార్యకర్తలుపాల్గొన్నారు.



## భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలి

### శ్రీ రాజ రాజేశ్వరస్వామి ఆలయం, బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనుల పురోగతిపై ఆరా

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ డిసెంబర్ 19: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లో భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. శ్రీ రాజ రాజేశ్వరస్వామి ఆలయం, బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనులు, భీమేశ్వర ఆలయంలో భక్తులకు మెరుగైన వసతుల కల్పన తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఆర్ అండ్ బీ సీఈ, శ్రీ రాజ రాజేశ్వరస్వామి ఆలయ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సమ్మక్క సారలమ్మ జాతర నేపథ్యంలో భక్తుల రద్దీ ఉంటుందని వివరించారు. దానికి అనుగుణంగా వసతులు కల్పించాలని ఆలయ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

శ్రీ రాజ రాజేశ్వరస్వామి ఆలయం, బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనులపై ఆరా తీశారు. ఆయా పనుల్లో వేగం పెంచాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్అండ్ బీ సీఈ రాజేశ్వరరెడ్డి, ఈఈ నరసింహాచారి, డీఈ శాంతయ్య, వీటీఏడీఏ సెక్రటరీ అన్సార్, శ్రీ రాజ రాజేశ్వరస్వామి ఆలయ డీఈ రఘునందన్ తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 24 న కలెక్టర్ కార్యాలయం ముందు ప్రభుత్వ పెన్షనర్ల నిరాహార దీక్ష

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ డిసెంబర్ 19: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జిల్లా రేవా అధ్యక్షులు మల్లారపు పురుషోత్తం అధ్యక్షతన ఈ నెల 24న రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయంల ముందు నిరాహార దీక్ష చేపట్టాలని రాష్ట్ర రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పిలుపుమేరకు సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఈనెల 24న ప్రభుత్వ పెన్షనర్స్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టడం జరుగుతుందని అయన తెలిపారు. ఈ సందర్భంగా పురుషోత్తం మాట్లాడుతూ.. మార్చి 2024 నుండి ఇప్పటివరకు దాదాపు 21 మాసములు గడిచిన రిటైర్డ్ అయిన ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వము నుండి ఏలాంటి బకాయిలు చెల్లించకపోవడం వలన తెలంగాణ రాష్ట్రంలో వివిధ జిల్లాలో దాదాపు 32 మంది రిటైర్డ్ ఉద్యోగులు మానసిక ఆవేదనకు లోనై మరణించారని తెలిపారు. బకాయిల చెల్లింపు విషయమే ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించుకున్న, ధర్నా కార్యక్రమాలు చేసిన, నిరసన కార్యక్రమాలు చేసిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదు అని తెలిపారు. కావున ప్రభుత్వం పైన రిటైర్డ్ ఉద్యోగుల రిటైర్మెంట్ బకాయిలు చెల్లించడం కొరకు ఒత్తిడి తీసుకురావడం కొరకు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ సంయుక్త కార్యచరణ సమితి పిలుపుమేరకు ఈనెల 24వ తేదీన రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే నిరాహారదీక్ష లకు ప్రభుత్వం నుండి బకాయిలు రాని రిటైర్డ్ ఉద్యోగస్తులు, సర్వీస్ ఉద్యోగులు, వివిధ సంఘాల నాయకులు మరియు పెన్షనర్స్ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మనవి చేశారు. ఈ కార్యక్రమంలో రేవా జిల్లా ప్రధాన కార్యదర్శి ధ్యానపల్లి పరమేష్, జిల్లా ఉపాధ్యక్షులు వంగ సుధాకర్ , జిల్లా కార్యవర్గ సభ్యులు కుబేర స్వామి, ప్రభాకర్ మరియు ఎస్.ఆర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
శనివారం 20 డిసెంబరు 2025



## ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్‌లను సన్మానించి జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు

ఝరాసంగం డిసెంబర్18 : ఝరాసంగం మండల కేంద్రమైన సిద్ధాపూర్ తండా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్‌లు నూతనంగా ఎన్నికైన గెలుపొందిన సందర్భంగా ఈరోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జహిరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు గారిని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. వారికి ఎమ్మెల్యే మాణిక్ రావు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



## క్రీడా పోటీలకు గురుకుల విద్యార్థులు ఎంపిక

నాగార్జునసాగర్ డిసెంబర్ 19 వాయిస్ టుడే ప్రతినిధి: సౌత్ జోన్ విశ్వవిద్యాలయ ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైన నాగార్జునసాగర్ బీసీ గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థులు,సాయి గణేష్, అఖిల్, శుక్రవారం నాగార్జునసాగర్ బిసి డిగ్రీ గురుకుల కళాశాల యాజమాన్యం అధ్యాపకులు తెలిపిన వివరాల ప్రకారం ఈ ఎంపికల ద్వారా వారు తెలంగాణ రాష్ట్రం తరఫున త్వరలో గచ్చిబౌలి,హైదరాబాద్‌లో నిర్వహించనున్న జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు పోటీల తేదీల వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థులు జాతీయ స్థాయికి ఎంపిక కావడం విశేషమని,ఇది యువతకు స్ఫూర్తినిస్తుందని కళాశాల అధ్యాపక వర్గం పేర్కొంది.చదువుతో పాటు క్రీడల్లోనూ నైపుణ్యం సాధించేందుకు కళాశాల అందిస్తున్న ప్రోత్సాహమే ఈ విజయానికి కారణమని వారు అభిప్రాయపడ్డారు.

ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు,విద్యార్థులు సాయి గణేష్, అఖిల్‌లను అభినందిస్తూ,జాతీయ స్థాయిలోనూ ఉత్తమ ప్రతిభ కనబర్చి గురుకుల కళాశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.



## నేటి నుంచి ముక్కోటి.. తరించాలి భక్తకోటి..!

భద్రాచలం: భద్రాచలం రామాలయంలో ముక్కోటి వైకుంఠ ఏకాదశి మహోత్సవాల వైభవం సాక్షాత్కరిస్తోంది. ప్రధాన వీధుల్లో స్వాగత ద్వారాలు ఆకట్టుకుంటున్నాయి. శనివారం (ఈనెల 20) నుంచి 28 వరకు రోజుకో రూపంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు దర్శనమిస్తారు. తొలిరోజు మత్స్యావతారంలో పూజలు అందుకుంటారు. ప్రధాన కోవెల నుంచి మిథిలా మండపానికి చేరుకున్నాక భక్తుల దర్శనార్థ కాసేపు అక్కడ వేంచేస్తారు. తిరువీధి సేవ అనంతరం తిరిగి కోవెలకు చేరుకుంటారు. ఇలా రోజంతా సందడే సందడి. అలంకరణకు పుష్పాలతో దండలు తయారుచేస్తున్నారు. ధ్వజస్తంభంతో పాటు కోవెలకు అలంకరించనున్నారు. కోవెల ప్రాంగణంలో పచ్చని మొక్కలు పేర్చి సుందరంగా తీర్చిదిద్దారు. విద్యుద్దీపాల అలంకరణతో కోవెల కాంతులీనుతోంది.

## దొంగతనం కేసులో ముగ్గురు నిందితుల అరెస్టు

ఖమ్మం: ఐదేళ్ల నాటి దొంగతనం కేసులో ముగ్గురు నిందితులను రైల్వే పోలీసులు అరెస్టు చేశారు. ఖమ్మం ప్రభుత్వ రైల్వే పోలీస్‌స్టేషన్‌లో సీఐ అంజలి శుక్రవారం తెలిపిన వివరాల ప్రకారం.. రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన శ్రీపాల్‌జైన్, మీఠాలాల్ విజయవాడలో ఉంటూ వేర్వేరుగా బంగారం, వెండి ఆభరణాల వ్యాపారం చేస్తున్నారు. శ్రీపాల్‌జైన్‌ను వ్యాపారంలో దెబ్బతీయాలని మీఠాలాల్ పథకం రచించాడు. 2020 మార్చి 2న తన వద్ద పనిచేసే భరత్‌కుమార్ మాలీ(మీఠాలాల్ తమ్ముడు)తో కలిసి శ్రీపాల్‌జైన్.. ఇల్లెందులో బంగారు, వెండి ఆభరణాలు తయారుచేయించుకొని ఖమ్మం గాంధీచౌక్ నుంచి రైల్వేగేట్ వరకు నడుచుకుంటూ వస్తున్నారు. ఈక్రమంలో భరత్‌కుమార్ పథకం ప్రకారం అక్కడి నుంచి వెళ్లిపోయాడు. దొంగతనం చేసేందుకు కిరాయికి మాట్లాడుకున్న రాజస్థాన్‌కు చెందిన భరత్‌సోలంకి, రఫీఖాన్, మహేశ్ కత్తితో శ్రీపాల్‌జైన్‌పై దాడి చేసి 373గ్రాముల బంగారు, వెండి నగలతో పాటు రూ.45వేల నగదు కలిగిన బ్యాగు (మొత్తం రూ.4.50లక్షల విలువ)ను తస్కరించారు. బ్యాగును మీఠాలాల్‌కు అప్పగించారు. తరువాత రూ.3లక్షలకు ఆ బ్యాగులోని సరకును మరో నగల వ్యాపారి ప్రకాశ్‌కుమార్‌మాలీకి అమ్మేశారు. బాధితుడు శ్రీపాల్‌జైన్ ఫిర్యాదు మేరకు ఖమ్మం రైల్వేపోలీసులు కేసు నమోదుచేశారు. ఘటన జరిగిన రెండు, మూడు రోజులకు ప్రధాన నిందితుడు మీఠాలాల్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించారు. రాజస్థాన్‌లో భరత్‌కుమార్ మాలీ, వైజాగ్‌లో భరత్ సోలంకి, గాజువాకలో ప్రకాశ్‌కుమార్ మాలీని పోలీసులు శుక్రవారం అరెస్టు చేసి కాజీపేట్ రైల్వే న్యాయస్థానంలో హాజరుపరిచారు. ముగ్గురు నిందితులకు కోర్టు రిమాండ్ విధించింది. మిగతా ఇద్దరు నిందితులు రఫీఖాన్, మహేశ్ పరారీలో ఉన్నారని సీఐ అంజలి తెలిపారు.

# గ్రామీణ ఉపాధి హామీ కూలీల పొట్ట కొట్టే బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలి

### సిపిఐ పార్టీ అనుబంధ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన




రాజన్న సిరిసిల్ల జిల్లా, డిసెంబర్ 19: ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లో గతంలో అధికారంలో ఉన్న యూపీఏ ప్రభుత్వ హయాంలో వామపక్ష పార్టీలు పోరాడి సాధించుకున్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రస్తుతం అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగా ఆ పథకం రద్దుచేసి నూతనంగా జిరాంజి బిల్లు తీసుకురావడానికి నిరసిస్తూ శుక్రవారం రోజు సిపిఐ పార్టీ అనుబంధ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు గుంటి వేణు, బుర్ర మల్లేశం లు మాట్లాడుతూ.. గ్రామీణ పేదలకు ఆధారంగా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పూర్తిగా నిర్వీర్యం చేసే ప్రయత్నంలో భాగంగా ప్రస్తుతం అధికారంలో ఉన్న బిజెపి సర్కారు కుట్రలు చేస్తుందని దానిలో భాగంగానే ఆ పథకాన్ని రద్దుచేసి నూతనంగా వి.బి జీ రామ్ జి పేరుతో కేంద్రం తీసుకొచ్చిన కొత్త బిల్లు అనేది ఉపాధి హామీ బిల్లును పూర్తిగా నీరుగారిచే విధంగా ఉందని గతంలో ఉపాధి హామీ పథకానికి కేంద్రం నుండి 90శాతం నిధులు వచ్చేవని కానీ ప్రస్తుతం నూతన బిల్లులో కేంద్రం నిధులు 60 శాతం రాష్ట్రం నిధులు 40 శాతం అని ప్రకటించడం చాలా దుర్మార్గమని అన్నారు. దీనివల్ల రాష్ట్రాలపై మరింత అదరపు భారం పడే అవకాశం ఉందని 40శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని చెప్పినా కూడా పనుల పర్యవేక్షణ మాత్రం పూర్తి అధిపత్యాన్ని కేంద్ర ప్రభుత్వం చలాయించే విధంగా ఈ బిల్లు రూపొందిందని అదే క్రమంలో టెక్నాలజీ పేరుతో కూలీల పని దినాలలో కోత పెట్టేందుకు కుట్ర చేస్తుందని ఆధార్ ఆధారిత చెల్లింపులు డిజి టెల్ హాజరుతో ఇప్పటికే కూలీలు సతమతమవుతూ ఉంటే కొత్త బిల్లులో బయోమెట్రిక్ ధ్రువీకరణ జియో స్పెషల్ టెక్నాలజీని తప్పనిసరి చేయనున్నారని వ్యవసాయ కూలీలు వృద్ధులకు బయోమెట్రిక్ పడడం ఎంతో కష్టమో తెలిసినా ప్రభుత్వం ఈ నిబంధపెట్టి పథకం నుంచి పేదలకు దూరం చేసే ప్రయత్నాలు చేస్తుందని వారు అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని అదే క్రమంలో గ్రామీణ పేదలకు జీవనాధారంగానున్న గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 200 రోజుల పని దినాలకు పెంచాలని, రోజుకు 600 వేతనంతో పని కల్పించాలని పనిచేస్తున్న చోట మౌలిక వసతులు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. లేదంటే రానున్న రోజుల్లో ఈ పోరాటాన్ని ఇంకా ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పంతం రవి, సోమ నాగరాజు, మంత్రి చంద్రయ్య, గాజుల లింగం, గుండేటి భాస్కర్, చందు, రాజన్న, బాలరాజు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ పి ఎఫ్ సిబ్బందికి సిపిఆర్‌పై అవగాహన



నాగార్జునసాగర్, డిసెంబర్, 19 : వాయిస్ టుడే ప్రతినిధి: ప్రభుత్వ కమల నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ హరికృష్ణ ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బందికి సిపిఆర్, ప్రథమ చికిత్సలపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రష్మీ సిపిఆర్ అనే విధానాన్ని ఎప్పుడు చేయాలి, ఎలా చేయాలి, ఏ పరిస్థితిలో చేయకూడదు మొదలగు వివరాలను ఎస్ పి ఎఫ్ సిబ్బందికి ప్రాక్టికల్గా వివరించారు. దీంతోపాటు పాముకాటు,తేలుకాటు గురైనప్పుడు అత్యవసర పరిస్థితిలలో ఎలా స్పందించాలనే వివరాలను తెలియజేశారు. డాక్టర్ నాగేంద్రబాబు అవసరమైనప్పుడు ప్రథమ చికిత్సను ఎలా అందించాలనే విషయాలను తెలియజేశారు. ఆసుపత్రిలోని ఇంటిగ్రేటెడ్ కౌన్సిలింగ్ మరియు టెస్టింగ్ సెంటర్ కౌన్సిలర్ మంచా నాయక్ హెచ్ఐవి మరియు ఎయిడ్స్ ల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆర్ ఐ లు శ్రీనివాసరావు, ప్రతాప్ నాయుడులు మాట్లాడుతూ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు తమ సిబ్బందికి సి పి ఆర్, ఫస్ట్ ఎయిడ్ ల పై నిపుణులచే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించమన్నారు. సిపిఆర్ లాంటి అత్యవసర చికిత్స విధానాలపై పూర్తి స్థాయిలో




అవగాహన ఉంటే అవసరమైనప్పుడు ప్రాణాపాయ స్థితి నుండి కాపాడవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు సర్కిల్ కార్యాలయ సూపర్డెంట్ దుర్గాప్రసాద్, ల్యాబ్ టెక్నీషియన్సు అంజయ్య, వీర బాబు, రాజు, ఎస్ పి ఎఫ్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఏ ఎస్ ఐ లు మహమూద్, కె ఆర్ రెడ్డి, అంబూ చౌహాన్, శ్రీనివాసరావు లా తో పాటు సాగర్ జెన్కో, సాగర్ డ్యాం భద్రత సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు మనసు గెలిచిన వేల్పుల సంపత్ కుమార్

### మీర్జాపూర్ గ్రామ సర్పంచ్‌గా ఘన విజయం ...

### నన్ను నమ్మిన ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటా సర్పంచ్ సంపత్...

హుస్నాబాద్ , వాయిస్ టుడే ప్రతినిధి డిసెంబర్ 20 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం మీర్జాపూర్ గ్రామ ప్రజలు నిస్వార్థ సేవకు నిజాయితీకి పట్టం కట్టారు. నికార్సైన కాంగ్రెస్ నాయకుడువేల్పుల సంపత్ కుమార్ ను గ్రామ సర్పంచ్ గా గెలిపించారు. ఈ సందర్భంగా మీర్జాపూర్ గ్రామ సర్పంచ్ వేల్పుల సంపత్ కుమార్ మాట్లాడుతూ నాకు ఊహ తెలిసినప్పటి నుంచి ఇప్పటివరకు కాంగ్రెస్ సిద్ధాంతాలకు అంకితమై పార్టీ కోసం నా జీవితం నా రాజకీయ ప్రయాణాన్ని అంకితం చేశానని నేను నిజమైన కాంగ్రెస్ కార్యకర్తని కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని కష్టకాలంలో ఎన్ని ఒత్తిడిలున్న పార్టీ జెండా భుజాన వేసిన వ్యక్తిగా మీర్జాపూర్ లో నాకు ప్రత్యేక గుర్తింపు ఉందని గత తెరాస ప్రభుత్వంలో పది సంవత్సరాలు అధికార పార్టీ ఎన్ని



ఇబ్బందులు పెట్టినా మీర్జాపూర్ గ్రామంలో కాంగ్రెస్ జెండా విడువలేదని పార్టీలు మారి అవకాశవాదిగా రాజకీయం చేయలేదని నమ్మిన సిద్ధాంతం కోసం ఒకే పార్టీ ఒకే సిద్ధాంతం ఒకే నిబద్ధతతో ముందుకు సాగానని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశీస్సులతో మీర్జాపూర్ గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తగా కాంగ్రెస్ గెలుపునకు నా వంతు సహకారం అందించానని ఇప్పుడు నేను పుట్టిన ఊరు రుణం తీర్చుకునే అవకాశం వచ్చిందని గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున నన్ను గెలిపించి నాపై పెద్ద బాధ్యత పెట్టారని వారు చూపిన ప్రేమ నన్ను నమ్మిన వ్యక్తిత్వాన్ని ఒమ్ము చేసుకోనని గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో మీర్జాపూర్ గ్రామానికి అధిక నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్ది రాష్ట్రంలోనే ఉత్తమ గ్రామపంచాయతీగా అవార్డు సాధించేందుకు నా వంతు ప్రయత్నం చేస్తానని ప్రజలందరూ ఈ ఐదు సంవత్సరాలు నాకు సహకరించాలని ఈ సందర్భంగా తెలియజేశారు మీ అందరి సహకారంతో పుట్టిన ఊరు రుణం తీర్చుకుంటానని గ్రామాన్ని గ్రామ శ్రేయస్సును ఎల్లవేళలామరువనని తెలియజేశారు.